
16వ పేజీలో...

## రాజ్యాంగంపై అవగాహన ఎంతో అవసరం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 26, నవంబర్ 2023 16 పేజీలు

# జిల్లాలో ప్రియాంక.. సుడిగాలి పర్యటన

నాలుగు నియోజకవర్గాల్లో రోడ్ షో



ప్రభాతవార్త, ఖమ్మం/మధిర : ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ శనివారం జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేశారు. నాలుగు నియోజకవర్గాలను కవర్‌చేస్తూ రోడ్ షోలు నిర్వహించారు. గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేసిన ప్రియాంక క్యాడర్‌లో మరింత జోష్ నింపుతూ రోడ్ షోలలో పాల్గొన్నారు. కాంగ్రెస్ శ్రేణులతో పాటుగా రోడ్ షోలో టీడీపీ జెండాలు రెపరెపలు చర్చనీయాంశంగా మారాయి. హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియానికి చేరుకున్న ప్రియాంక అక్కడి నుండే రోడ్ షో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పటేల్ స్టేడియం నుండి ఆరంభమైన ఈ రోడ్ షో ఖమ్మం నగరం నుండి పాలేరు నియోజకవర్గానికి చేరుకుంది. అనంతరం ఆమె మధిర, సత్తుపల్లిలోనూ పర్యటించడం ద్వారా పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపించింది. ఇందిరమ్మ పోలికతో ఉండే ప్రియాంక గాంధీని చూడడానికి సామాన్య ప్రజలు సైతం రోడ్లపైకి చేరడంతో రోడ్ షోలు జన సంద్రంగా మారిపోయాయి.

- రోడ్ షోకు పోటెత్తిన పార్టీ శ్రేణులు
- నృత్యాలతో జోష్ నింపిన ప్రియాంక గాంధీ
- చర్చనీయాశంగా మారిన టీడీపీ జెండాల రెపరెపలు


2వ పేజీలో...


వివరాలు మెయిన్ పేజీలో...

## రాజకీయ వ్యాపారం.. దేశానికే ప్రమాదకరం

- ఎమర్జెన్సీ కంటే తీవ్ర ప్రమాదంలో ప్రజాస్వామ్యం
- విలువలు, సిద్ధాంతాలు, ప్రజా ఉద్యమాలకు పట్టం కట్టండి
- దేశ భవిష్యత్ రీత్యా చట్ట సభల్లో వామపక్ష ప్రజాప్రతినిధులుండాలి
- సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

## బూటకపు ఎన్నికలను బహిష్కరించండి

- -బీఆర్ఎస్‌కు మావోయిస్టు పార్టీ మద్దతు అని ప్రచారం పచ్చి అబద్ధం
- -మావోయిస్టు పార్టీ కార్యదర్శి వెంకటేష్

భద్రాద్రికొత్తగూడెం ప్రభాతవార్త ప్రతినిధి

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) సాధారణంగా పార్లమెంట్ వ్యవస్థలో భాగంగా జరుగుతున్న బూటకపు ఎన్నికలను బహిష్కరిస్తుందనే మా పార్టీ విధానం తెలిసిందేనని,



2లో...


## అభ్యర్థిస్తున్నా.. ఆలకించరా ..?

- ఆఖరి గడువు సమీపిస్తున్నా స్పందించరా
- 2వేల మంది బీఎస్సీ (ఎన్) విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకం
- ఐఎన్‌సీ నిబంధనల ప్రకారం అడ్మిషన్ నిబంధనలు వర్తింపజేయాలి
- కేఎన్‌ఆర్ హెచ్‌యూ నియామాల వలన అర్హత కోల్పోయిన 2వేల మంది విద్యార్థులు
- తక్షణమే తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకోవాలంటూ వేడుకోలు

2వ పేజీలో...

భద్రాచలం, ప్రభాతవార్త :

ఒకళ్ళ .. ఇద్దరా ఏకంగా 2వేల మంది బీఎస్సీ (నర్సింగ్) విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్ధకరంగా మారాయంటే ఆశ్చర్యం కలుగక మానదు. గత 10 సంవత్సరాలుగా లేని నిబంధనలతో నర్సింగ్ విద్యార్థులను నరకయాతనకు గురి చేస్తుంది. విద్యార్థులు



# జిల్లాలో ప్రియాంక సుడిగాలి పర్యటన

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంగా ప్రజల మద్దతుతో ఇందిరమ్మ ప్రజారాజ్యాన్ని ఏర్పాటుచేయనున్నామని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గొప్ప వారని, ప్రజల సమస్యలను పరిష్కరిం చడం ప్రజలకోసం పనిచేయడమే కాంగ్రెస్‌కు గాంధీజి నుండి నేటివరకు తెలిసిన అనుసరిస్తున్న సిద్ధాంతమన్నారు. దేశ ఐక్యతకోసం రాహూల్‌గాంధీ చేసిన భారత్‌జోడో యాత్ర స్ఫూర్తితో తెలంగాణాలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు భట్టివిక్రమార్క సుధీర్ఘ పాదయాత్ర చేయడం అభినందనీయ మన్నారు. తెలంగాణాలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని ప్రజలకు పంచకుండా పాలకులే పంచుకునేందుకు పదేళ్ళకాలంగా పనిచేస్తున్నదన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పనిలో అవినీతి ఉన్నదన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో పేద మధ్యతరగతి ప్రజలు కష్టాలు పడుతున్నారన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేదని, పండించిన పంటకు గిట్టుబాటుధర కల్పించలేదని, నిరుద్యోగ యువతకు ఉద్యోగఅవకాశాలు కల్పించలేదని విమర్శించారు. రాష్ట్రం ఏర్పాటుకోసం ఎవరైతే ఆత్మబలిదానాలు చేసారో ఆ ఆకాంక్షలు నేటికీ నెరవేరలేదని అన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్న చత్తీస్‌ఘడ్‌లో రైతురుణమాఫీ చేసామని, రూ.500లబోనస్‌తో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. యువతకు ఉపాధికల్పనలో దేశంలో అగ్రబాగాన ఉన్నదన్నారు. అలాగే కర్నాటకలో అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను అమలుచేసేందుకు తక్షణచర్యలు చేపట్టామన్నారు. పదేళ్ళుగా ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలు పరిష్కారం కావాలన్నా, ప్రభుత్వ ఆదాయం ప్రజలకు పారదర్శకంగా పంపిణీ జరగాలన్నా కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధి ప్రకటించిన విధంగా 6గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పాటుచేసిన వెంటనే అమలుచేస్తామన్నారు. తెలంగాణాలో బిఆర్‌ఎస్‌కు మద్దతునిస్తున్నామని ఎంఐఎం ప్రకటించిందని, అలాగే బిజెపి బిఆర్‌ఎస్‌లు కలిసే ఉన్నాయని, బిఆర్‌ఎస్, బిజెపి. ఎంఐఎంపార్టీలు ఒక్కటేనని వీరంత ఒకవైపునుంటే కాంగ్రెస్‌పార్టీ ఒకవైపు ఉండి ప్రజలముందుకు వచ్చిందన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రజలే గొప్పవారని, ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రజలకోసం పనిచేయడమే కాంగ్రెస్‌కు గాంధీజి నుండి నేటివరకు తెలిసిన అనుసరిస్తున్న సిద్ధాంతమన్నారు. కెసిఆర్,బిజెపి నరేంద్రమోడిలు తాము ప్రజలకంటే అతీతులమని అనుకుంటున్నారని విమర్శించారు. పదేళ్ళుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్‌ను గెలిపించాలని, తెలంగాణాలో మార్పుకావాలి కాంగ్రెస్‌రావాలని ఆమె ప్రజల్ని కోరారు. బీఆర్‌ఎస్ పాలనలో ఎవరికీ ఉద్యోగాలు రాలేదని సీఎం కేసీఆర్ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే కేసీఆర్‌ను ఇంటికి పంపించాలని, బీఆర్‌ఎస్ అభ్యర్థులను ఓడించాలని ఆమె పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం మహిళలు, యువత, రైతులు ఇతర వర్గాల శ్రమతో వచ్చిందన్నారు.

వచ్చిన తెలంగాణ ఈ పదేళ్ల కేసీఆర్ పాలనలో భ్రష్టు పట్టిందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో అక్కడ ఉద్యోగాలు కల్పించి, ప్రభుత్వ సంపద ప్రజలకు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రియాంక విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో ఖమ్మం, పాలేరు, మధిర, సత్తుపల్లి పార్టీ అభ్యర్ధులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టి విక్రమార్క, మట్టా రాగమయి ఉన్నారు.

# ప్రజా సమస్యలపైనే నిరంతర పోరాటాలు

## ప్రజల పక్షాన వామపక్షాలను చట్టసభల్లోకి పంపాలి

## త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మానిక్ సర్కార్

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 25 :**



ప్రజా సమస్యలపైనే నిరంతరం సీపీఎం పోరాటం చేస్తుందని ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న శాసన సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా సీపీఎం పార్టీ పని చేస్తుందని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మానిక్ సర్కార్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలోని శ్రామిక భవన్ నందు పినపాక నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. ప్రజల పక్షాన వామపక్షాలను చట్టసభల్లోకి పంపాలని అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటమి సహజం అని కమ్యూనిస్టులు నిరంతరం పేద కార్మికులు, కర్షకులు కోసం పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ తప్పిదాల వలనే దేశంలో ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీ మైనార్టీ మహిళలు, విద్యార్థులు, యువజనులు అణిచివేతకు గురయ్యారని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాల కారణంగా బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం దేశంలో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ, మిజోరాం, రాజస్తాన్ రాష్ట్రాల్లో శాసన సభ ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో ఫాసిస్టు బీజేపీని ఓడించడమే లక్ష్యంగా సీపీఎం పార్టీ పని చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, నిమ్మల వెంకన్న, గద్దల శ్రీనివాస్, రాములు, నర్సింహారావు, కాంతారావు, వెంకన్న, నాగమణి, టీపీఎంపీ ప్రసాద్, నందం ఈశ్వర్‌రావు, రాములు, రాజు పాల్గొన్నారు.

# అభ్యర్థిస్తున్నా.. ఆలకించరా ..?

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం శూన్యం. ఒక పక్కన ఆఖరి గడువు ముంచుకొస్తుంది. అయినా పట్టింపేలేదు. ఏమి చేయలో తెలియని స్థితిలో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు. వివరాలలోకి వెళ్తే .. కేఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ ఈ నెల 22వ తేదీన టీఎస్ -ఎం.సెట్ క్వాలిఫైడ్ విద్యార్థులు 0 శాతం పర్సంటైల్ సడలింపుతో కన్వీనర్ కేటగిరి మాత్రమే అర్హులని, మేనేజర్‌మెంట్ కేటగిరి సీట్లకు కాదని పేర్కొంటూ సర్క్యులర్‌ను జారీ చేసింది. మేనేజ్‌మెంట్ కేటగిరి విద్యార్థులు తప్పనిసరిగా 0 శాతం పర్సంటైల్ సడలింపుతో నీట్ అర్హత మాత్రమే కలిగి ఉండాలని జారీ చేసి, అడ్మిషన్ యొక్క ప్రక్రియకు ఈ నెల 30వ తేదీ ఆఖరి గడువుగా నిర్ధారించింది. ఇదిలా ఉండగా కేఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ మాత్రం కన్వీనర్ కేటగిరి, మేనేజర్‌మెంట్ కేటగిరికి వేరువేరుగా అడ్మిషన్ నియమాలు వర్తింపజేసింది. దీంతో మేనేజ్‌మెంట్ కేటగిరిలోని 2వేల మంది విద్యార్థులు అర్హత కోల్పోయారంటే ఆశ్చర్యం కలుగకమానదు. నీట్ అర్హత పొందిన విద్యార్థులు కొంతమంది మాత్రమే అందుబాటులో ఉన్నారు. 2వేల సీట్లు ఖాళీగా మిగిలిపోయే నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం కన్వీనర్, మేనేజర్ కేటగిరిల రెండింటికి ఒకే విధమైన అడ్మిషన్ నిబంధనలను వర్తింపజేయాలని కోరుతున్నారు. గత 10 సంవత్సరాల నుండి కన్వీనర్ కేటగిరి, మేనేజ్‌మెంట్ కేటగిరికి ఒకే రకమైన నిబంధనలు అమలు చేస్తూ బైపీసీ ఇంటర్మీడియట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేశారు. కావున విద్యార్థులకు తగిన న్యాయం చేస్తూ వారి విద్యా సంవత్సరాన్ని కాపాడాలని కోరుతున్నారు.

కేఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ ఇటీవల ఈ నెల 20వ తేదీన ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ న్యూ ఢిల్లీ నియమాలు, నిబంధనలతో బీఎస్సీ (ఎన్) విద్యార్థులను అడ్మిట్ చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ ప్రస్తుత సర్క్యులర్ మునుపటి సర్క్యులర్‌కు విరుద్ధంగా జారీ చేశారని నర్సింగ్ విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. విశ్వ విద్యాలయం ఈ సంవత్సరం కన్వీనర్ కేటగిరికి 63వేల ర్యాంక్‌తో ఎం.సెట్ పరీక్షను, మేనేజ్‌మెంట్ కేటగిరికి నీట్‌ను ప్రవేశపెట్టింది. అర్హత సాధించిన విద్యార్థులు అందుబాటులో లేనందున 3500 బీఎస్సీ (ఎన్) సీట్లు ఖాళీగా ఉన్నాయి. విద్యార్థులు, మేనేజ్‌మెంట్‌ల అభ్యర్ధనతో, కన్వీనర్ కేటగిరికి మరియు మేనేజ్‌మెంట్ కేటగిరి రెండింటికి ఎలాంటి బేదం లేకుండా బీఎస్సీ (ఎన్) కోర్సులో అన్ని అడ్మిషన్‌ల కోసం సాధారణ ప్రవేశ పరీక్ష టీఎస్ -ఎంసెట్/ నీట్ 2023కు హాజరైన 0 శాతం పర్సంటైల్ విద్యార్థులను చేర్చుకోవడానికి ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ఈ నెల 6వ తేదీన నిబంధనలను సడలించింది. అందువలన బీఎస్సీ (ఎన్) కోర్సు ప్రవేశం కొరకు ఐఎన్‌సీ నిబంధనలు ప్రకారం 10 సంవత్సరాల నుండి అనుసరిస్తున్న కన్వీనర్ కేటగిరి, మేనేజ్‌మెంట్ కేటగిరి రెండింటికి యూనిఫాం రూల్స్ ఆధారంగా టీఎస్ -ఎంసెట్/ నీట్ 0 శాతం పర్సంటైల్ వర్తింపచేయాలని కేఎన్ఆర్ విశ్వవిద్యాలయం అధికారులను విన్నవిస్తున్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని అడ్మిషన్ నియమాలను సవరించి వెంటనే తగు న్యాయం చేయాలని నర్సింగ్ విద్యార్థులు కోరుతున్నారు.

# పోరాడే వారికే పట్టం కట్టండి

**-బీజేపీకు బీఆర్‌ఎస్ బీ టీం**

**-బీఆర్‌ఎస్‌కు ఓటు వేసే బీజేపీకు వేసినట్లే**

**-భద్రాద్రి ప్రజల గొంతుక కారం పుల్లయ్యను గెలిపించండి**

**-భద్రాద్రిలో త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ రోడ్ షో**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ప్రజా సమస్యలపై పోరాడే వారికే పట్టం కట్టి భద్రాచలం గొంతుక కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపాలని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యుడు మాణిక్ సర్కార్ భద్రాచలం ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నెల 30వ తారీఖున జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో భద్రాచలం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విజయాన్ని కాంక్షిస్తూ శనివారం భద్రాచలం పట్టణంలో మాణిక్ సర్కార్ రోడ్ షో నిర్వహించారు. బ్రిడ్జి సెంటర్ చెక్‌పోస్టు పాయింట్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్‌లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి ప్రజలను ఉద్దేశించి మాణిక్ సర్కారు మాట్లాడుతూ .. బీజేపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ప్రజల్ని విభజించి పాలించాలని చూస్తున్నాయని ఆరోపించారు. కేంద్రంలో ఉన్న బీజేపీకి బీఆర్‌ఎస్ సర్కార్ బీ టీంగా వ్యవహరిస్తుందని, బీఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లేనని అన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆదివాసీలపై అనేక రకాల దాడులు ఎక్కువైయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలు ఎంతో చైతన్యవంతులు కాబట్టే 30 సంవత్సరాల పాటు భద్రాచలంలో ఎర్రజెండా రెపరెపలాడిందని గుర్తు చేశారు. మరోసారి భద్రాచలం ప్రజల చైతన్యాన్ని చూపించే సమయం వచ్చిందని, ఈ అసెంబ్లీ ఎన్నికలలో సీపీఐ(ఎం) పార్టీని గెలిపించి ఈ ప్రాంత సమస్యలపై పోరాడే యువకుడు కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మాజీ పార్లమెంట్ సభ్యుడు మీడియం బాబురావు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏ.జే.రమేష్, సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, సున్నం గంగా, బీ.రమేష్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకట్‌రెడ్డి, బండారు శరత్‌బాబు, ఎర్రశెట్టి వెంకటరామారావు, లీలావతితో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ముందుగా మాణిక్ సర్కార్ రోడ్‌షోకు పట్టణం నుండి ప్రజలు తరలి వచ్చి బ్రహ్మారథం పట్టారు. బ్రిడ్జి సెంటర్ నుండి ప్రారంభమై రోడ్డు షో కార్యక్రమంలో పూలవర్షం కురిపించారు. డోలు, కోయలు, తీన్మార్ డ్యాన్స్‌లతో కార్యకర్తలు స్వాగతం పలికారు.

# బూటకపు ఎన్నికలను బహిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి..)

బీఆర్‌ఎస్ పార్టీకి మావోయిస్టులు మద్దతు పలుకుతున్నారని ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని పిలుపునిచ్చారు. మేము ఏ అభ్యర్థికి, ఏ పార్టీకి మద్దతు తెలుపలేదని, మేము ఈ బూటకపు ఎన్నికలను బహిష్కరించండి అనే పిలుపు పత్రికలకు లేఖలు విడుదల చేసిన విషయం గమనించాలని కోరారు. బూర్జువ పార్టీలు, వ్యక్తులు, ప్రజలను మోసం చేయడానికి మావోయిస్టు కమిటీతో మాట్లాడుకున్నా మంటూ మాపై తప్పుడు చేస్తున్నారని, ఆ ప్రచారాన్ని ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని, మాపై తప్పుడు ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ లీడర్లు, మాజీ మావోయిస్టులు, వ్యక్తులు ఎవ్వరూ చెప్పినా ప్రజల్లో బహిర్గత పరుస్తామని ఆ లేఖ ద్వారా హెచ్చరించారు.

# నిడదవోలులో ఘనంగా భద్రాద్రి రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉనకరమిల్లి (నిడదవోలు)లోని కాపుల రామాలయంలో వైభవోపేతంగా జరిగింది. శనివారం అక్కడకు చేరుకుని శ్రీరామప్రచార రథంకు భక్తుల నీరాజనాల నడుమ శ్రీస్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది. ముందుగా శ్రీరామప్రచార రథానికి రామభక్తులు, మహిళలు కోలాటాల నడుమ ఘనస్వాగతం పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణమండపంలో శ్రీసీతారాములను ఆశీనులను చేసి కళ్యాణ తంతును ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ప్రాశస్త్యాన్ని కళ్యాణంలో పాల్గొన్న



భక్తులకు వివరించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్రధారణ, శుభ ముహూర్తం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, వేదాశీర్వచనంతో కళ్యాణ తంతు ముగిసింది. ఈ సందర్భంగా వందలాది మంది భక్తజనం శ్రీస్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి తరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి వేడుకలకు కామేపల్లి శివాలయం ముస్తాబు

**కామేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:**

కార్తీక పౌర్ణమి వేడుకలకు కామేపల్లి శివాలయం ముస్తాబు అయింది. ఇప్పటికే ఆలయ కమిటి చైర్మెన్ గొట్టుపర్తి శివాజీ ఆధ్వర్యంలో ఆల



యాన్ని అన్ని రంగాల్లో ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆధ్యాత్మిక



కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలతో నిర్వహిస్తున్నారు. శివునికి ప్రీతిపాత్రమైన కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని బాలా త్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి (శివాలయం) దేవాలయం ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయడం జరిగింది. గత ఎ నిమిది దశాబ్దాలుగా నిర్వహిస్తున్న ఉత్సవాలను ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయాన్ని సిద్ధం చేసిన్నట్లు తెలిపారు. ఆదివారం పౌర్ణమి ని పురస్కరించుకుని సహస్ర 1008 దీపాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం



జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులుకావాలని శివాజీ కోరారు.


## వైభవంగా బాలాజీ వేంకటేశ్వరుని కళ్యాణం



**అన్నపురెడ్డిపల్లి, నవంబరు 25, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శ్రీదేవి, భూదేవీ సమేతశ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం శనివారం వైభవంగా జరిగింది. ప్రాత:కాలం నుండి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మద్యాహ్నం శ్రీదేవి, భూదేవి తో శ్రీ బాలాజీ వేంకటేశ్వరుని కళ్యాణాన్నిసంప్రదాయ రీతిలో వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మద్య ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు జరిపించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలను అందజేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ మేనేజరు పాకాల వెంకటరమణ ఆదేశాల మేరకు సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఈదురు గాల్లులకు పడిపోతున్న వరి పంట



**కామేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో ఈదురు గాలులకు వరి పంట పడిపోతుంది. వాతావరణం లో చోటు చేసుకున్న మార్పులు, ఈదురు గాలుల ప్రభావంతో రైతులు సాగు చేసిన వరి పంట కింద పడిపోతుంది. ఆరుగాలం కష్టపడి పంటను సాగు చేశారు. గత మూడు, నాలుగు రోజులుగా వాతావరణంలో పెనుమార్పులు వచ్చి ఈదురు గాలులతో పాటు కురుస్తున్న వర్షాలకు పంట కింద పడిపోతుంది. పంట కోతకొచ్చే సమయంలో ఇలాంటి వాతావరణం రావడం తమకు నష్టపరిచేలా ఉందని పలువురు రైతులు శనివారం వాపోయారు.

## శేఖర్‌రెడ్డి విజయానికి ప్రచారం

**బీబీనగర్, నవంబర్ 25 ప్రభాతవార్త**

భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం పాటుపడాలని జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. శనివారం వడ్డెర సంఘం నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆంజనేయులును కలిసి వడ్డేరుల సంఘం పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం పాటుపడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొలుసుల కనకయ్య, వ పీట్ల మల్లేశం, పాలకొల్లు ఆంజనేయలు, రాచమల్ల శ్రీనివాసులు, ఆకుల ప్రభాకర్, లాలూ నాయక్ పాల్గొన్నారు.

## సాగర్ కాలువలో పడి వ్యక్తి మృతి

**నేలకొండపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:**

ఆచార్లగూడెం గ్రామంకు చెందిన కురం నర్సయ్య '(48) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు శనివారం సాగర్ కాలువలో పడి మృతి చెందాడు. కొరటేను సమీపం లోని సాగర్ కాలువ నందు వంటి పై ఉన్న వస్త్రాలకు అంటిన మట్టిన కడుగుకునేందుకు వెళ్ళిన నర్సయ్య కాలు జారి ప్రమాదవశాత్తు సాగర్ కాలువలోని నీటిలో పడటంతో మృతి చెందినట్లు బంధువులు, గ్రామస్తులు తెలిపారు. మృతుడు నర్సయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.


## సఖి (181) సేవలను సద్వినియోగం చేసుకోండి



**అన్నపురెడ్డిపల్లి, నవంబరు 25, ప్రభాతవార్త**

ఆపదలో ఉన్న మహిళలు సఖి (181) కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మిషన్ కోఆర్డినేటర్ సంతోషి రూప, సోషల్ కౌన్సిలర్ రాజామణి కోరారు. "స్త్రీలపై హింస వ్యతిరేక అంతర్జాతీయదినోత్సవం" సందర్భంగా సిడిపిఓ నిర్మలాజ్యోతి ఆద్వర్యంలో శనివారం మండల పరిధిలోని పెంట్లం, నామవరంసెక్టార్లలోని అంగన్‌వాడీ టీచర్లకు సఖి హెల్ప్‌లైన్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీలపై జరిగే అరాచకాలు, అత్యాచారాలపై స్పందించటానికి 24 గంటలూ సఖి (181) హెల్ప్‌లైన్‌నెంబరు అందుబాటులో ఉంటుందని, బాల్య వివాహాలు, వరకట్న వేదింపులు, గృహహింస, లైంగిక వేధింపులు, బాలికల అక్రమ రవాణా వంటవి ఉంటే 181 హెల్ప్‌లైన్ నెంబరు ఉపయోగించుకునే విధంగా అంగన్‌వాడీ టీచర్లు మండలంలోని మహిళలకు అవగాహన కల్పించాలనికోరారు. 18 సంవత్సరాలు నిండి ఖాళీగా ఉన్న యువతులకు టెక్నికల్ ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సఖి సిబ్బంది శారద, స్వాతి అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అరుణ, గంగాజలం, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పత్తి పంటకు ప్రాణం పోసిన అకాల వర్షం



**కామేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షం పత్తి పంటకు ప్రాణం పోసింది. ఓ వైపు వరి పంటకు నష్టం వాటిల్లింది. కానీ పత్తి పంటకు మాత్రం ఈ వర్షం ప్రాణం పోసినట్లు అయిందని రైతులు ఆనందంను వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పత్తి పంట ఇటీవల వర్షాలు లేక ఎండిపోయే పరిస్థితి దాపరించింది. కానీ అకాలంగా కురిసిన వర్షం పత్తికి ప్రాణం పోసినట్లు అయింది అని రైతులు పేర్కొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కాంగ్రేస్ సీనియర్ నాయకుడు నగేష్ మృతి






**నేలకొండపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి గ్రామంకు చెందిన సీనియర్ కాంగ్రేస్ నాయకుడు నిమ్మగడ్డ నగేష్ (50) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడు నగేష్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. మృతుడు నిమ్మగడ్డ నగేష్ సతీమణి గౌరి నేలకొండపల్లి గ్రామ పంచాయతీ 7వ వార్డు మెంబర్‌గా ఉన్నారు. నిమ్మగడ్డ నగేష్ మృతి సమాచారం తెల్సిన వెంటనే జిల్లా కాంగ్రేస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి, బిజేపి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్ధి నున్నా రవికుమార్, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామరావు, మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు మృతుడు నిమ్మగడ్డ నగేష్ మృతదేహంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు నగేష్ కుటుంబ సభ్యులను వారు పరామర్శించి సంతాపం తెలిపారు. అలాగే, మృతుడు నిమ్మగడ్డ నగేష్ మృతదేహంను సందర్శించి నివాళులు అర్పించిన వారిలో మండల కాంగ్రేస్ నాయకులు వంగవీటి నాగేశ్వరరావు, నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, కడియాల శ్రీనివాసరావు, కందిమళ్ళ హరిబాబు, రాయపూడి నారాయణరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, మామిడి వెంకన్న, కడియాల నరేష్, జెర్రిపోతుల అంజనీ, గుడిమళ్ళ మధు, టిడిపి నాయకులు గోగినేని వెంకట సీతారామారావు, అక్కినేని నాగేశ్వరరావు ఉన్నారు.

## నేడు ఆర్కేపురం లో 1008 కార్తీక దీపోత్సవం



**కామేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం రామకృష్ణాపురం సువర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవస్థానం లో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భముగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు 1008 కార్తీక



దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హనుమాన్ భక్తమండలి కన్వీనర్ బైరోజు శ్రీనివాస చారి శనివారం తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




# హాజరు తక్కువ గల విద్యార్థికి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఒక విద్యార్థి కొన్ని రోజులుగా కళాశాలకు హాజరుకాకపోవడంపై ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అధ్యాపకులు విద్యార్థి తల్లిదండ్రులకు, విద్యార్థికి శనివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. మహదేవపురం గ్రామానికి చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఒక విద్యార్థి కొన్ని రోజులుగా కళాశాలకు రాకుండా గైర్హాజరవ్వడంతో కళాశాల ప్రిన్సిపల్ చొరవ తీసుకున్నారు. కళాశాలలో పనిచేసే అధ్యాకులను ఆ విద్యార్థి స్వగ్రామమైన మహదేవపురం గ్రామానికి పంపించారు. ఈ విద్యార్థి తల్లిదండ్రులకు విద్యార్థికి అధ్యాపకులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం నష్టపోకుండా విద్యార్థిని క్రమం తప్పకుండా కళాశాలకు పంపాలని ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి అయితే విద్యార్థికి మంచి



భవిష్యత్తు ఉంటుందని వారు తల్లిదండ్రులకు తెలిపారు. విద్యా సంవత్సరం నష్టపోకుండా ఉండాలంటే విద్యార్థుల హాజరు శాతం రోజువారీగా ఉండేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని నచ్చజెప్పారు. పొలం పనుల కారణంగా మా అబ్బాయిని కళాశాలకు పంపలేదని, సోమవారం నుండి కళాశాలకు హాజరయ్యేలా బాధ్యత తీసుకుంటామని వచ్చిన అధ్యాపకులకు తల్లిదండ్రులు హామీ ఇచ్చారు. విద్యార్థి భవిష్యత్తు కోసం తమ ఇంటికి వచ్చి నచ్చచెప్పిన అధ్యాపకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# వివిధ ప్రాంతాల్లో రామయ్యకళ్యాణం నిర్వహించి భద్రాద్రి చేరుకున్న సిబ్బందికి సన్మానం



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు శ్రీరామ ప్రచార రథంలో ద్వారా చేరుకుని అక్కడ భక్తుల నడుమ నిర్వహించి శనివారం సాయంత్రం భద్రాచలం చేరుకున్న అర్చకులు,అధికారులు, సిబ్బందికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి స్వాగతం పలుకుతూ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ .. ఈ నెల 15వ తేదీన జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలోని శ్రీఅయ్యప్పదేవాలయంలో, 16వ తేదీన శ్రీలింగా శ్రీనివాసశర్మ వారి ఆధ్వర్యంలో చాగల్లులో, 18వ తేదీన తణుకులోని ఆకుల బోర్డు ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో, 21వ తేదీన కొవ్వూరులోని పెనకరమెట్టలో, 23వ తేదీన దేవరపల్లిలోని శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో,24వ తేదీన హనుమాన్ జంక్షన్‌లో, 25వ తేదీన నిడదవోలు మండలం, ఉనకరమిల్లిలోని కాపుల రామాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణాన్ని విజయవంతంగా నిర్వహించి శనివారం భద్రాచలం చేరుకోవడం జరిగిందని తెలియజేశారు.

## నిత్యాన్నదానానికి విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి తెనాలి వాస్తవ్యులు కమలాకుమారి శనివారం రూ.1లక్ష విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికి అందజేశారు. గుంటూరు జిల్లా తెనాలి పట్టణానికి చెందిన కమలాదేవి గతంలో దేవస్థానం పర్యవేక్షకురాలిగా పనిచేసి పదవి విరమణ చేశారు.

## ముందస్తు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:**

శనివారం భద్రాచలం విశ్రాంత ఉద్యోగుల భవనంలో రాజ్యాంగ సృష్టి కర్త బీ.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను వారి చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. అంబేద్కర్ రాజ్యాంగ రచనా కాలంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని అత్యంత విలువైన రాజ్యాంగాన్ని మనకు అందించారు అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భూషణ్‌రావు అధ్యక్షత వహించారు. తదుపరి రాజ్యాంగ పీటికలోని అంశాలను వెంకటేశ్వరరావు సభ్యులచేత ప్రమాణం చేయించారు. ముఖ్యఅతిధులుగా జానవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కస్తూరి, రాష్ట్ర సభ్యులు వెంకటేశ్వరరావు, డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ భద్రయ్య, డాక్టర్ గోళ్ళ భూపతిరావు, జిల్లా కార్యదర్శి తిరుపతి రావు, ఉపాధ్యక్షులు వీరభద్రం, విశ్రాంత సంఘ సభ్యులు తులసిదాస్ హనుమంతు రావు, భాస్కర్, శేఖర్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. జాన్ణవిజ్ఞాన వేదిక నిర్వహించే మూఢనమ్మకాలు వ్యతిరేక కార్యక్రమాలు చెకుముఖి సైన్స్ సంబరాలుగురించి జానవిజ్ఞాన వేదిక సెక్రటరీ తిరుపతిరావు వివరించారు. మొదటి మహిళా సుప్రీం కోర్టు జడ్జి ఫాతిమా బేగంకు నివాళులు అర్పించారు. ట్రెసరర్ హనుమంత రావు వందన సమర్పణ చేశారు.

# శ్రీబాలదుర్గాదేవీ మానసదేవీ ఆలయంలో కార్తీకమాస పూజలు





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధార్మిక, ఆధ్యాత్మిక మన గుడి కార్యక్రమంలో భాగంగా భద్రాచలంలో వెలసి ఉన్న శ్రీబాలదుర్గాదేవీ, మానసాదేవి ఆల యం లో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని టీ టీడీ హెచ్‌డీపీపీ ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక నదీ స్నానం, కార్తీక సోమవార వ్రత ప్రాశస్త్యం, కార్తీక సోమవార వ్రత ఫలం అనే ధార్మిక ఉపన్యాసాలను పిలకా నాగేందర్‌రెడ్డి భక్తులకు వివరించారు. అనంతరం స్వర రాగ సుధ భద్రాచలం మండలి భజన బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. ఇదిలా ఉండగా కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీకపౌర్ణమి విశిష్టత కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించబడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శశికళ, భజన మండలి అధ్యక్షులు జువ్వాది వరలక్ష్మి, సునీత, రామలక్ష్మి, బేబి, అరుణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:**

భద్రాచలం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈవీఎం ఎన్నికల నమూనాతో ఈ సందర్భంగా ఓటర్లకు అవగాహన కల్పించారు. భద్రాచలం పట్టణంలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు విస్తృత ప్రచారం గావించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో గురించి ఓటర్లకు వివరించారు. కరపత్రాలను పంచిపెట్టారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఈ ప్రచార కార్యక్రమం చురుకుగా సాగింది. టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలివీస్తోందని, భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు దాదాపు ఖరారు అయిపోయిందని ఆయన జోష్యం చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వ్తే, ఇక పేదల కష్టాలు తొలగిపోతాయని అన్నారు. మేనిఫెస్టో అమలు ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఊరట కలుగుతుందన్నారు. భద్రాచలం నియోజవకర్గంను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, ఓటమి ముగింట బీఆర్ఎస్ ఉందని పేర్కొన్నారు. విజ్ఞులైన భద్రాచలం ప్రాంత నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ చేసిన మోసాన్ని మర్చిపోలేదని ఈ ఎన్నికల్లో చక్కని తీర్పు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ల నరేష్, కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు చింతిరేల రవికుమార్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, బలుసు



సతీష్, అడబాల వెంకటేశ్వరరావు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, సరెళ్ళ వెంకటేష్, సుధీర్, వరుణ్, మహిళా కార్యకర్తలు వసంతాల రాజేశ్వరి, సరిత, జగ్గా కుమారి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, ఎస్‌కే.అజీమ్, కుంచాల రాజారాం, కంభంపాటి సురేష్ కుమార్, వసంతాల కళ్యాణి, రాసమళ్ళ రాము, శాంతినగర్ కాలనీ, జి.లక్ష్మణ్, సోంపాక నీరజ, పూదోట ప్రకాష్ రావు, తుమ్మల రాణి, అన్నం వెంకటేశ్వర రెడ్డి, రామకృష్ణ, సూదుల వీరస్వామి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ విద్యార్థినికి రాష్ట్ర స్థాయి అవార్డు

**సారపాక ప్రభాతవార్త:**

స్థానిక సారపాక బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విద్యార్థిని చిట్టూరి దుర్గా భవానికి సత్య సాయి సేవా సమితి వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బిఎన్ఆర్ దుర్గాభవానికి అభినందనలు తెలియజేశారు. అనంతరం బిఎన్ఆర్ మాట్లాడుతూ.. బ్రిలియంట్ విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతినీ పొందడం మాకు ఎంతో గర్వంగా ఉందని, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాలలో పాల్గొని, తమ ప్రతిభను చాటి చెప్పేలా వారిని ప్రోత్సహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇంటర్‌లో కూడా రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించి అందరి మన్ననలను పొందాలని, తమ కాలేజ్‌కి, తల్లిదండ్రులకు, తమ ఊరికి మంచిపేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బిఎన్ఆర్, అధ్యాపక బృందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గీత కార్మికుల సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

నడిగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త

కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ కల్లు దుకాణాలు ఉన్న ప్రతి గ్రామంలో చెట్ల పెంపకానికి ఐదెకరాల భూమి కేటాయించాలన్నారు. కల్లుకు మార్కెట్, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. సభ్యులందరికీ ద్విచక్రవాహనాలు ఇవ్వాలన్నారు. గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా రూ. 10 లక్షలకు పెంచాలని, గీతన్న భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మికులకు భరోసా లేకుండా పోయిందన్నారు. ఎంతో మంది కార్మికులు ప్రమాదవశాత్తు తాటి చెట్ల పైనుండి కింద పడి తీవ్రంగా గాయపడుతున్నారన్నారు. పలువురు కార్మికులు చనిపోయినప్పటికీ ఎక్స్‌గ్రేషియా సకాలంలో చెల్లించడం లేదన్నారు. గీత వృత్తిలో సాంకేతికత పెంచాలన్నారు. గీత కార్మిక సొసైటీలకు ప్రభుత్వాలు కేటాయించిన భూములకు రక్షణ లేకుండా పోయిందన్నారు. హైబ్రిడ్ తాటి, జీలుగ, ఖర్జూర, ఈత చెట్లను అభివృద్ధి చేసి సొసైటీలకు పంపిణీ చేస్తే భవిష్యత్‌లో యువతను ఆకర్షించేందుకు, మరణాలను తగ్గించేందుకు వీలు కలుగుతుందన్నారు. గీత కార్మికులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే ఏ పథకాన్ని అమలు చేయలేదన్నారు. గీత కార్మికుల సంక్షేమానికి రూ. 100 కోట్లు కేటాయించామని ప్రభుత్వం చెప్పినప్పటికీ బడ్జెట్ పత్రంలో మాత్రం రూ. 30 కోట్లు చూపించారన్నారు. హామీలే తప్ప అమలు చేయలేదన్నారు. గీత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు పాలకులు చొరవ చూపాలని వెంకటేశ్వర్లు కోరారు.

## మల్లయ్యను గెలిపించాలని కోడలు ప్రచారం

చిలుకూరు, నవంబర్ 25 ప్రభాతవార్త ;



కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యను గెలిపించాలని కోరుతూ ఆయన పెద్ద కోడలు నవిత చిలుకూరులో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. తొలుత కాలువ ఒడ్డున ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి బొల్లం మల్లయ్య యాదవ్‌ను అత్యదిక మేజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్ధించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డా సురేష్, అల్సకాని జనార్ధన్, కస్తూరి నర్సయ్య, కొండా అన్నపూర్ణ, ఎస్‌కె పాషా, మల్లెపంగు రమేష్, అల్లి వీరబాబు, సిద్దెల పిచ్చయ్య, అమరారపు శ్రీను, నూకపంగు వెంకటి తదితరులున్నారు.

## అమిత్‌షా రోడ్‌షోకు తరలి వెళ్లిన బిజెపి నాయకులు

చండూరు,25నవంబర్,ప్రభాతవార్త:



చౌటుప్పల్‌లో శనివారం నిర్వహించే అమిత్‌షా రోడ్‌షో కార్యక్రమానికి చండూరు మున్సిపాలిటీకి చెందిన బిజెపి నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. అదేవిదంగా ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పందుల సత్యంగౌడ్, బోడ ఆంజనేయులు గౌడ్, నాగరాజు,రషీద్,తదితరులు పాల్గొన్నారు.

## 27న అయ్యప్ప మహాపడిపూజ

చండూరు,25నవంబర్,ప్రభాతవార్త:



చండూరు పట్టణంలో ఈ నెల 27వ తేది సోమవారం అయ్యప్ప మహాపడి పూజను నిర్వహిస్తున్నట్లు గురుస్వామి ,గాంధీజి విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన చిన్న కుమారుడు కన్నె స్వామి సుమంత్ పుట్టినరోజు సందర్భంగా పడిపూజను అయ్యప్పగుడి సమీపంలోని తన నివాసంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అయ్యప్ప,ఆంజనేయస్వామి మాలధారణ స్వాములు ,భక్తులు విచ్చేసి పూజలో పాల్గొనాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఆయన వెంట గురుస్వాములు కట్ట అంజయ్య,బొమ్మరబోయిన వెంకటేశం, కన్నెస్వామి హేమంత్‌లు ఉన్నారు.

## బొల్లం మల్లయ్య యాదవ్‌ని అత్యధిక మెజారీటీతో గెలిపించాలి

-బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోగరు రమేష్

మునగాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని కలకోవ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్, గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త దేయంగా పని చేయాలని ఈ సందర్భంగా కలకోవ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోగరు రమేష్ పిలుపునిచ్చారు. డోర్ టు డోర్ తిరిగి వివిఎంలో గుర్తులను ప్రనతి ఓటర్‌కి చూపించాలని కలకోవ గ్రామం నుంచి మల్లయ్య యాదవ్‌కి అత్యధిక మెజార్టీ ఇచ్చే విధంగా మీరందరూ పని చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొంపెల్లి వీరబాబు గౌడ్, బిఆర్ఎస్ మండల నాయకులు గన్న నరసింహారావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మండవ వీరబాబు గౌడ్, సొసైటీ డైరెక్టర్ పత్తిపాక లక్ష్మీనారాయణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరగాని వీరభద్రం గౌడ్, వార్డు నెంగర్ మునగలేటి వీరబాబు, కోఆప్షన్ సభ్యుల మండవ చిన్న సైదులు, పనస వీరయ్య, అనంతు శీను, దొంతగాని లింగయ్య గౌడ్, సుంకరి శీను, మనగలేటి నాగయ్య, బచ్చు నర్సింహారావు, మునగలేటి చంద్రశేఖర్, కొంపెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం

అనంతగిరి ప్రభాతవార్త:

అనంతగిరి మండలం వాయలసింగవరం గ్రామంలో శనివారం బొల్లం మల్లయ్య యాదవ్ తరపున ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల గురించి ఓటర్లకు వివరించడం జరిగింది. ఈనెల 30వ తేదీన జరుగు ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి మల్లయ్య యాదవ్‌ని గెలిపించి కేసీఆర్‌కి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు, గ్రామ సర్పంచ్ బుర్రా రజిత, చిన వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకన్న, మండల యూత్ కార్యదర్శి కంటు శ్రీకాంత్, వార్డు మెంబర్లు బొడ్డుపల్లి ప్రవీణ్, మేళ్ళచెర్వు గురవయ్య, మన్నెం లింగయ్య, యూత్ అధ్యక్షుడు బొర్రాయశ్వంత్, బీఆర్ఎస్ నాయకులు కంటు చిన నాగేశ్వరరావు, గూడపూరి పున్నయ్య, కాకాని వెంకటేశ్వర్లు, దేవులపల్లి నాగరాజు, కంటు పెద నాగేశ్వరరావు, నల్లబోతుల గోపి, పులకాని గోపి, గొడుగు గోపి, మల్లెబోయిన గంగరాజు, చిప్పల రాంబాబు, కంటు వెంకట్, ఆకారపు కిరణ్, గడ్డం వీరబాబు, నందిగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆకాశ దీపోత్సవం

నడిగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త

స్థానిక శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శనివారం ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సిరిపురం, శ్రీరంగాపురం, వల్లాపురం, రత్నవరం, తెల్లబెల్లి, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లోని శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో ఆకాశ దీపోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ప్రమిదల్లో నూనె వేసి ఒతు_లు వెలిగించారు. దీపాలతో నిర్వహించిన కార్యక్రమం ఆకట్టుకుంది. కార్తీక మాసం ముగిసేంత వరకు ఆకాశ దీపోత్సవాన్ని నిర్వహించనున్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## జ్వాలా తోరణం నిర్వహణకు ఏర్పాట్లు



నడిగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని పలు దేవాలయాల్లో ఆదివారం జ్వాలా తోరణం నిర్వహణకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి, శ్రీ షిర్డిసాయిబాబా, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాలతో పాటు సిరిపురం, రత్నవరం, వేణు గోపాలపురం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో జ్వాలా తోరణాన్ని నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించు కోవడంతో ఆలయాల నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఎంతో మంది భక్తులు ముందుకు వచ్చి స్వామి వారికి నూనెను విరాళంగా సమర్పించారు. జ్వాలా తోరణంలో దీపాలను వెలిగించడం ప్రాధాన్యతను సంతరించుకోవడంతో ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ప్రచారం



నడిగూడెం, నవంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం, రత్నవరం, ఎఖ్లాస్‌ఖాన్‌పేట, నడిగూడెం తదితర గ్రామాల్లో శనివారం కోదాడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ నాయకులు ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్ధించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందన్నారు. తిరిగి అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించడంతో పాటు మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలన్నీ అమలు చేసి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రయ్య, గోవింద్, కోటిరెడ్డి, రామారావు, రామకృష్ణ, నాగిరెడ్డి, శంకర్, శ్రీను, వెంకటరెడ్డి, ఖలీల్ అహ్మద్, భోనగిరి ఉపేందర్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## 8 లీటర్ల నాటు సారా పట్టివేత

కొండమల్లేపల్లి 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామపంచాయతీలోని బుడ్డోని తండాకు చెందిన ఇస్లావత్ దీప్లా తండ్రి సేవియా ఎన్నికల నియామవళికి విరుద్ధంగా 8 లీటర్ల నాటు సారాను కొండమల్లేపల్లి ఆర్టీసీ బస్టాండ్ వద్ద స్థానిక పోలీసులకు పట్టుబడడంతో నాటు సారాను సీజ్ చేసి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేశామని స్థానిక ఎస్ఐ వీరబాబు తెలిపారు.




## కార్మికుల హక్కులను పోగొట్టిన పాపం కమ్యూనిస్టులు, కాంగ్రెస్‌లదే

### విలేఖరుల సమావేశంలో బీఆర్ఎస్ నేతలు మోరె భాస్కర్, తొగరు రాజశేఖర్



కొత్తగూడెం, నవంబర్ 25 – ప్రభాతవార్త: ఇందిరాగాంధీ నేతృత్వంలో ఎమెర్జెన్సీకి మద్దతు పలికిన నీచాతినీచమైన చరిత్ర కమ్యూనిస్టులదని, అలాంటి పార్టీ నేడు ఒక్క స్థానంలో పోటీ చేయడం కోసం కాంగ్రెస్ పార్టీదగ్గర మోకరిల్లి ఎర్రజెండా విలువ తీసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోరె భాస్కర్‌రావు, తొగరు రాజశేఖర్‌రావులు తీవ్రంగా మండిపడ్డారు. శనివారం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణిలో కార్మికుల హక్కులను పోగొట్టిన ఘనమైన చరిత్ర కమ్యూనిస్టు, కాంగ్రెస్‌లేనని, అలాంటి వారు ప్రస్తుతం ఉమ్మడిగా పోటీ చేస్తూ సుద్దులు పల్లె వేస్తున్నారని, కార్మికలోకం ఆ పార్టీలను క్షమించదని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం పాటుపడిన ఈ ప్రాంత బీసీబీ బిడ్డ యూనియన్ కొమరయ్య ఎన్నికల్లో పోటీ చేస్తే ఆ పార్టీలోని అగ్రనాయకత్వం కుట్రలు చేసి ఓడించిన చరిత్ర కూడా వీరిదేనని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. ఈ సమావేశంలో మల్లెల ఉషారాణి, బండి రాజుగౌడ్, దిడ్డిరామన్, కలకోటి ఐలయ్య, సంగెపు రాంప్రసాద్, మధు, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండ యువతికి డాక్టరేట్




చుంచుపల్లి, నవంబర్ 25 – ప్రభాతవార్త: మండల కేంద్రమైన చంద్రుగొండకు చెందిన తలారి ప్రశాంతికి విజయవాడలోని కేఎల్ విశ్వవిద్యాలయంలో శనివారం స్టాటిటిక్స్‌లో డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు. ప్రముఖ సినీనటుడు మురళీమోహన్, యూనివర్సిటీ ప్రధానాచార్యులు సమక్షంలో ఈ డాక్టరేట్ పట్టాను అందించారు. బీఎస్ఎన్ఎల్ రిటర్డ్ ఉదోయగి తలారి ఆంతోని, రాణి దంపతుల కుమార్తె అయిన ప్రశాంతి 2000–01లో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పూరినత చేసుకుంది. ప్రశాంతి డాక్టరేట్ పట్టా పొందడం పట్ల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## సీఎంపీఎఫ్ హైదరబాద్ కార్యాలయాన్ని సందర్శించిన లక్ష్మారెడ్డి

కొత్తగూడెం, నవంబర్ 25 – ప్రభాతవార్త: సీఎంపీఎఫ్ హైదరాబాద్ కార్యాలయాన్ని శనివారం బీఎంఎస్ సీఎంపీఎఫ్ ట్రస్టు బోర్డు మెంబర్ కొత్తకాపు లక్ష్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా రీజినల్ సీఎంపీఎఫ్ కమీషనర్ హరి పచోరీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సింగరేణి కార్మికులు, విశ్రాంత కార్మికులు, కాంట్రాక్టు కార్మికుల సీఎంపీఎఫ్ సమస్యలపై మాట్లాడారు. తదుపరి కార్యాలయ ఆవరణలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సింగరేణి పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మందా రమాకాంత్, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ మజ్దూర్ సంఘ్ ఇంచార్జ మహేష్‌లు పాల్గొన్నారు.



## మహిళా కళాశాలలో ఎన్‌సీసీ డే



కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 25 – ప్రభాతవార్త: స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కాలేజీలో ఎన్‌సీసీ డేను నిర్వహించారు. కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో జీఎం ఎడ్యుకేషన్ వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ బి.నికోలస్, ప్రిన్సిపాల్ చింతా శారద ఆధ్వర్యంలో కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ నవీన్‌యాదవ్ ఆదేశానుసారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాశాలలైన తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీ, కొత్తగూడెం, మణుగూరు, శ్రీరామచంద్ర డిగ్రీ కాలేజీ, సింగరేణి డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన 80 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ శ్రీలత, ఎన్‌సీసీ కేర్ టేకర్లు డాక్టర్ జి.మధు, అనురాధ, శేఖర్, రుచిత పాల్గొన్నారు.

## అందరం కలిసి వనమాను గెలిపించుకుందాం: కోనేరు చిన్ని

కొత్తగూడెం, నవంబర్ 25 – ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని కార్మికులు, ఉద్యోగులు అందరం కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును గెలిపించుకుందామని బీఆర్ఎస్ పినపాక నియోజకవర్గ ఇంచార్జి కోనేరు సత్యనారాయణ (చిన్ని) అన్నారు. రామవరంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలోశనివారం రాత్రి ఎండీ రజాక్ ఆధ్వర్యంలో పీవీకే5 షాఫ్ట్‌లోని ఉదోయగులు, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి వనమా గెలుపు కోసం అందరూ కష్టపడి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూసన వీరభద్రం, గోపు కుమారస్వామి, బుడిక రాజేశ్వరరావు, చిలక రాజయ్య, గౌస్, చెరిపల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, నటరాజ్, కనకరావు, నాగార్జున, గడప రాజయ్య, వల్లాల సాంబమూర్తి, కృష్ణ, మోహన్, సందీప్, గోపీ, శంకర్, శ్రీరాములు, నాగేందర్, రమేష్, రాంబాబు, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.





## ఆకలికి తెలియదు కుల మతాలు

### ఒకే పళ్లెములో ఐదుగురు భోజనం చేసి అందరం ఒక్కటే...



చంద్రుగొండ, నవంబర్ 25 – ప్రభాతవార్త: దేశం మొత్తం డిటిజల్ వైపు అడుగులు వేస్తూ అందరం సమానమే అందరూ ఒక్కటే ఒకరు తక్కువ ఒకరు ఎక్కువ అనే బేధం లేకుండా ప్రభుత్వాలు ఎన్ని అవగాహన సదస్సులునిర్వహించినా కానీ ఎక్కడో ఒకచోట కుల పిచ్చి ఉన్న కొందరు కుల వివక్షత చూపుతూ సంతోషిస్తూ కాలం వెళ్లదీస్తున్న ఈ రోజుల్లో కుల మతాలకు అతీతంగా ఒకే కంచంలో ఐదుగురు భోజనం చేసిన ఘటన శనివారం ప్రభాతవార్త కంట పడింది. చంద్రుగొండ మండలంలో ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల ప్రచారంలో ఎవరు పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఆ పార్టీ నాయకులు అభిమానులు గ్రామాల్లో వారి వారి అభ్యర్థులతో ప్రచారాలు పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో పాల్గొన్నకార్యకర్తలకు మధ్యాహ్న భోజన నదుపాయ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగానే శనివారం కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణ గెలుపుకోసం అభ్యర్థి పర్యటనలో మండలంలోని మంగయ్యబంజర్ గ్రామంలో కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన భోజన ఏర్పాట్లలో అనుకున్న దానికంటే ఎక్కువ జనాభా భోజనం చేసేందుకు ఒకేసారి ఇక్కడ చేరుకోవడంతో వడ్డించేందుకు ఉపయోగిసునతన్న బేశన్లలోనే అన్నం కూర వేసుకొని ఆకలికి తెలియదు కుల మతాలు అనే విధంగా ప్రచారానికి వచ్చిన ఐదుగురు యువకులు ఒకే ప్లేట్‌లో భోజనం చేశారు. ఇది చూసిన వారంతా ఆశ్చర్యంగా తిలకించారు. కానీ వారు మాత్రం సంతోషంగా భోజనం చేశారు.

## ఎన్నికల డ్యూటీల నుంచి అనారోగ్యంతో ఉన్న వారిని తప్పించాలి

### పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేయాలి: బీఎంఎస్

కొత్తగూడెం, నవంబర్ 25 – ప్రభాతవార్త: సింగరేణి యాజమాన్యం అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ విధుల కోసం క్లరికల్, సెక్రెటేరియల్ ఉద్యోగుల సమనమతి కానీ సంబంధిత డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీల అభిప్రాయం లేకుండా ఉద్యోగుల లిస్టు కలెక్టరేట్‌కు పంపించడం జరిగింది. ఇందులో అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్లు అంటే గుండెజబ్బు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, పీహెచ్‌సీ వాళ్ల పేర్లు కూడా పంపించడం జరిగిందని, వాళ్ల ఎన్నికల విధులు నిర్వహించే పరిస్థితిలో లేరని బీఎంఎస్ నేత పి.మాధవ్‌నాయక్ అనానరు. ఈ విషయాన్ని తెలుసున్న ఆయన ఈ నెల 24వ తేదీన జీఎం పర్సనల బసవయ్యను కలిసి చర్చించారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందిలో చాలా మంది అనారోగ్యం, గర్భిణీలు, బాలింతలు ఉన్నారని, వారికి విధులు కేటాయించవద్దని అన్నారు. అదే విధంగా వారి పేర్లు ఇచ్చే ముందు ఒకసారి హెచ్‌వోడీలు, సంబంధిత అధికారులతో చర్చించి ఉంటే బాగుండేదని అన్నారు. ఈ విషయంపై జీఎం సానుకూలంగా స్పందిస్తూ శనివారం ఉదయం 11 గంటలకు ఇబ్బందులు ఉన్న వారి వినతి ద్వారా యాజమాన్యానికి తగిన చర్యలు నిమిత్తం పంపించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీ కృష్ణారెడ్డి, ఊట్ల గణేష్, బాలకృష్ణ, సుందర్‌రావు, రాంసింగ్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో నవభారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 25 – ప్రభాతవార్త: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బాచుపల్లిలో శుక్ర, శనివారాల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో నవభారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి కొట్టే సాయిశ్రీవాత్సవ్ ప్రతిభ చాటారు. బ్రెస్ట్ స్ట్రోక్ 200, 50 మీటర్ల విభాగంలో రాణించి రెండు కాంస్య పతకాలు సాధించాడు. ఈ సందర్భగా విద్యార్థి మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి పోటీల్లో రెండు కాంస్య పతకాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని, స్విమ్మింగ్ కోచ్‌లు, తల్లిదండ్రులు ప్రోత్సాహంతో ఈ రెండు పతకాలు సాధించానని, ఇదే స్ఫూర్తితో మరిన్ని పతకాలు సాధించి పట్టణానికి మంచి పేరు తీసుకొస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎంవీ శ్రీనివాసరెడ్డి, కోచ్‌లు శామ్యూల్, రాంబాబు, సంధ్య, హనుమంతు, రాజు, సామేలు అభినందించారు.





## కూనంనేని విస్తృత ప్రచారంలో తోడుగా 'తూము'

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 25 – ప్రభాతవార్త:**
కాంగ్రెస్, టీజేఎస్, టీడీపీ, సీపీఎం, ప్రజాపంత, బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపును కాంక్షిస్తూ నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల విస్తృత ప్రచారంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు తూము చౌదరి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. ప్రతీ రోజు ఎన్నికల ప్రచారంలో కూనంనేనికి మద్దతుగా ఉంటూ తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీ స్కీంలను వివరిస్తూ ఇంటింటికి తిరుగుతూ సీపీఐ అభ్యర్థి కూనంనేనిని గెలిపించాలని ఆయన అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ అధినాయకత్వం ఆదేశాలను తూచా తప్పక పాటిస్తూ తనవంతుగా బాధ్యతను నిర్వర్తిస్తున్నారు.








## రుద్రంపూర్‌లో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ప్రచారం



**కొత్తగూడెం, నవంబర్ 25 – ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ రుద్రంపూర్ కార్మిక ప్రాంతంలో శనివారం బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. రుద్రంపూర్ ఎంఎస్టూ ఏరియా, తిలక్‌నగర్‌లో గల్లీగల్లీ తిరుగుతూప్రభుత్వ పథకాలను వివరించారు. కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ రజాక్, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, నిమనమల సాగర్, అజీజ్‌ఖాన్, సర్పంచ్ సాగర్, ఎంపీటీసీ ఆరీనత మక్కడ్, రాజేంద్రప్రసాద్, పోషం శ్రీనివాస్, వినయ్, విజయ్, పద్మ, అంతడుపుల శివ, డాన్ శ్రీను, రాఘవమ్మ, సునీత, నాగమణి పాల్గొన్నారు.

## ముగిసిన పాలిటెక్నిక్ జిల్లాస్థాయి అంతర క్రీడా పోటీలు

**చుంచుపల్లి, నవంబర్ 25 – ప్రభాతవార్త:**
మండలంలోని రుద్రంపూర్‌లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో జిల్లా అంతరస్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2023–24 శనివారంతో ముగిసింది. శుక్ర, శనివారాలు రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాల నుంచి 9 పాలిటెక్నిక్ కళాశాలలో ఈ గేమ్‌నసలో పాల్గొన్నాయని పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ నాగముణి నాయక్ చెప్పారు. చివరి రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. ఈవెంట్లకు అథ్లెటిక్స్ కబాడీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ టేబుల్ టెన్నీస్, చెస్ పోటీలను నిర్వహించారు. మొదటి స్థానం, రెండవ స్థానం పొందిన అభ్యర్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు. తొలిరోజు జరిగిన క్రీడలను సింగరేణి ఏరియా జీఎం శాలెంరాజు ప్రారంభించారు. రెండో జరిగిన ముగింపు పోటీల్లో సింగరేణి డీవైజీఎం ఏబీ హరినారాయణ పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. కబడ్డీలో బాలుర విభాగంలో జీపీటీ మధిర, రన్నర్‌గా కేఎల్ఆర్ పాల్వంచ, బాలికల విభాగంలో జీపీటీ మధిర, రన్నర్‌గా కొత్తగూడెం పాలిటెక్నిక్, ఖోఖోలో బాలుర విభాగంలో విన్నర్‌గా జీపీటీ కొత్తగూడెం, రన్నర్‌గా జీపీటీ మధిర, బాలికల విభాగంలో విన్నర్‌గా జీపీటీ కొత్తగూడెం, రన్నర్‌గా జీపీటీ మధిర, వాలీబాల్‌లో విన్నర్‌గా బాలుర విభాగంలో ఎస్ఎస్ఐటీ సత్తుపల్లి, రన్నర్‌గా జీపీటీ కొత్తగూడెం, బాలికల్లో విన్నర్‌గా అకిట్స్ కొత్తగూడెం, రన్నర్‌గా ఎస్ఎస్ఐటీ సత్తుపల్లి, బ్యాడ్మింటన్‌లోలో బాలుర విభాగంలో విన్నర్‌గా జీపీటీ కొత్తగూడెం, రన్నర్‌గా ఎస్ఎస్ఐటీ సత్తుపల్లి, బాలికల విభాగంలో విన్నర్‌గా అకిట్స్ కొత్తగూడెం, రన్నర్‌గా ఎస్ఎస్ఐటీ సత్తుపల్లి, టేబుల్ టెన్నీస్‌లో బాలుర విభాగంలో విన్నర్‌గా జీపీటీ కొత్తగూడెం, రన్నర్‌గా ఎస్ఎస్ఐటీ సత్తుపల్లి, బాలికల విభాగంలో విన్నర్‌గా జీపీటీ కొత్తగూడెం, రన్నర్‌గా జీపీటీ కొత్తగూడెం, చెస్‌లో బాలుర విభాగంలో విన్నర్‌గా జీపీటీ కొత్తగూడెం, రన్నర్‌గా అకిట్స్, బాలికల విభాగంలో జీపీటీ కొత్తగూడెం విన్నర్‌గా, ఎస్ఎస్ఐటీ సత్తుపల్లి రన్నర్‌గా నిలిచాయి. అథ్లెటిక్స్‌లో కూడా ఆయా కళాశాలల క్రీడాకారులు సత్తా చాటారు.





## తాత గెలుపు కోసం మనుమరాళ్ల ప్రచారం



**పాల్వంచ, నవంబర్ 25 – ప్రభాతవార్త:**
తమ తాత గారైన వనమా వెంకటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన మనుమరాళ్లు ప్రచారంలో మరింత ముందుకు దూసుకుపోతున్నారు. శనివారం పాల్వంచ మండలంలోని జగన్నాథపురం–కేశవాపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దెంతెలబోర, గంగదేవిగుప్ప, ఎస్సీ కాలనీ, బంద్రిగుండ, నారాయణరావుపేట, నాగారం సెంటర్, నారాయణరావుపేట, నాగారం సెంటర్, రంగాపురం, నాగారం కొత్త కాలనీల్లో విస్తృతంగా ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో బత్తుల మధుచంద్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రెండో వార్డులో వనమా ప్రచారం

**కొత్తగూడెం, నవంబర్ 25 – ప్రభాతవార్త:**
మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ ఆధ్వర్యంలో రెండో వార్డులో శనివారం రాత్రి వనమా వెంకటేశ్వరరావు విస్తృత ప్రచారం చేశారు. వార్డు ప్రజలతో ఆయన మాట్లాడారు. కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపిస్తేనే ఇప్పుడు అమలవుతున్న పతకాలు అన్ని కొనసాగుతాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని పథకాలు ఆగిపోతాయన్నారు. నేను స్థానికుడినని, నన్ను గెలిపిస్తే మీకు ఎల్లప్పుడు తోడగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, బీఆర్ఎస్‌నాయకులు పాల్గొన్నారు.





## కార్పియో వాహనాన్ని ఢీ కొట్టిన ఇసుక లారీ

**ఏటూర్‌నాగారం,నవంబర్ 25, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం చెక్ పోస్టు సమీపంలో కార్పియో వాహనాన్ని శనివారం సాయంత్రం ఇసుక లారీ ఢీ కొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళితే ఛత్తీష్‌ఘడ్ రాష్ట్రం, భీజాపూర్ జిల్లా ఆవుపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు సిజి 1802014 కార్పియో వాహనంలో మేడారం దర్శనానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఏటూర్‌నాగారం చెక్ పోస్టు సమీపంలో కార్పియో వాహనంలోని సుమన్ కారమ్ (23) వాంతులు చేస్తూ తల బయటకు పెట్టడంతో హైదరాబాదుకు ఇసుక లోడుతో వెళ్తున్న ఇసుక లారీ ఎదురుగా వచ్చి ఢీ కొట్టడంతో సుమన్ కారమ్ అక్కడిక్కడే మృతి చెందాడు. కార్పియో వాహనంలోని మిగతా వారంతా క్షేమంగా ఉన్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాపిక్ జామ్ క్లియర్ చేసి మృతదేహాన్ని సామాజిక వైద్యశాలకు తరలించారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పొదెం వీరయ్య గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్ యువనాయకుల ప్రచారం

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:**
భద్రాచలం పట్టణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే పొదెం వీరయ్య గెలుపును కాంక్షిస్తూ పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్, మసీద్ సెంటర్, యుబీ రోడ్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వ్యాపారస్తులకు, పాదచారులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈవీఎం ఎన్నికల నమూనాతో ఓటర్లకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పొదెం మధు చంద్ర, ఓల్డ్ మార్కెట్ వినోద్, రాఖీ, షారుక్ తదితరులు పాల్గొన్నారు.



# వలస దారుల ఆటలు ఇక్కడ సాగవు

- ప్రజల గుండెల్లో నేను... నా గుండెల్లో ప్రజలు
- అమావాస్య పున్నమీ వాసులకు ప్రజలే బుద్ధి చెప్తారు
- నియోజకవర్గంలో లక్ష ఇండ్లు కట్టించాను
- ఇళ్ల స్థలాలు ఇచ్చి పేదలను ఆదుకున్నా
- రూ.350 ఓట్లతో కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధి
- కారు గుర్తుపై ఓట్లువేసి తనను గెలిపించండి
- ఎన్నికల ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు





**కొత్తగూడెం, నవంబర్ 25 – ప్రభాతవార్త:** ఎన్నిల సమయంలో ఒకలా ఓడితే.. మరోలా చుక్కల్లో చంద్రుని వలే కనిపించే వలసదారులు ఆటలు ఇక్కడ సాగవని, ప్రజల గుండెల్లో నేను... నా గుండెల్లో నా ప్రజలు ఉన్నారని, ఎన్ని కపట నాటకాలు ఆడినాఈ ఎన్నికల్లో విజయం తనకే కట్టబెడతారని అన్నారు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 23, 33, 34, 24, 26, 25, 36, 1,2,3,4,5,27 వార్డుల్లో నిర్వహించిన విస్రృత ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడఆరు. నేను గెలిచినా ఓడినా ప్రజల్లోనే ఉంటానని, ఉన్నాని, కానీ కొంతమంది ఎన్నికలు వచ్చినప్పుడు ఒక లా, ఓడినప్పుడు మరోలా వ్యవహరిస్తూ ఉంటారని, అమావాస్య పున్నమీ వాసులకు ప్రజలే బుదినద చెప్తారని అన్నారు. నియోజకవర్గాన్ని అడుగడుగునా అభివృద్ధి చేసిన ఘనత తనదేనన్నారు. నియోజకవర్గంలో లక్ష ఇండ్లు కట్టించానని, నియోజకవర్గానికి కిన్నెరసాని నీటిని తీసుకొచ్చి ప్రజలు దాహార్తిని తీర్చానని అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ సుందరంగా తీర్చిదిద్దుతున్నానని, ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లులేని ప్రజలు తనను అడుగగానే 800 మంది నిరుపేద ప్రజలకు పాత కొత్తగూడెంలో స్థలాలు కేటాయించానని అన్నారు. పోస్టాఫీస్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహన్ని ఏర్పాటు చేయించానని చెప్పారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు.

# ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**అశ్వాపురం, నవంబర్ 25, ప్రభాతవార్త.** ఆచరణ సాధ్యంకాని కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలు నమ్మి మోసపోకుండా ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మండలంలోని కొమ్ముగూడెం అశ్వాపురం ఎస్సీ కాలనీ తురుములగూడెం గొందిగూడెం కొత్తూరు వేములూరు ఎలకలగూడెం గొంది గూడెం భీమవరం రామవరం కోరెంవారిగుంపు బండ్లవారిగుంపు వెంకటాపురం మామిళ్ళవాయి తుమ్మలచెరువు కుర్వాపల్లి కొత్తూరు మొండి కుంట మల్లెలమడుగు సత్యనారాయణపురం రామచంద్రాపురం నెల్లిపాక నెల్లిపాకబంజర బీజీకొత్తూరు సీతారామపురం ఆనందాపురం సర్వాయిపాడుబంజర చవిటి గూడెం గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలప్రజలు మహిళలు ఆయనకు పూలవర్షంతో ఘనస్వాగతం పలికారు. ఆయా గ్రామాలలోని వనదేవతలను దర్శించుకొని రేగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ రైతు బంధు ఎకరానికి 10వేల నుండి 16వేల రూపాయలకు క్రమేణా పెంచనున్నట్లు, సౌభాగ్యలక్ష్మి పథకంద్వారా పేదమహిళలకు నెలకు 3వేల రూపాయలు అందజేస్తారని, తెల్లరేషన్ కార్డు లబ్దిదారులకు కేసీఆర 5లక్షల రూపాయల బీమా వర్తింపజేస్తారని, అగ్రవర్ణ పేదలకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయనున్నారని, 400రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తారని బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను కేసీఆర్ రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ ప్రధాన కార్యదరి ్శ మర్రి మల్లారెడ్డి మాజీ ఎంపీపీ కొల్లు



మల్లారెడ్డి సీనియర్ నాయకులు ధైద నారాయణరెడ్డి జాలె రామకృష్ణారెడ్డి ఈదర సత్యనారాయణ కందుల కృష్ణార్జునరావు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి

-సర్పంచ్‌ల సమావేశంలో వెల్లడి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్యగెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజల్లోకి తీసుకెళ్తామని దుమ్ముగూడెం మండలానికి చెందిన కొందరు సర్పంచ్‌లు తెలిపారు. దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కొందరు సర్పంచ్‌లు సమావేశంలో దుమ్ముగూడెం మండల



సర్పంచ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ .. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను, రైతులను, మహిళలను మోసం చేసిందని, ఈ ప్రభుత్వం గద్దె దిగేలా తగిన బుద్ధి చెపుతామని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వర్సా శివరామకృష్ణ, తెల్లం వరలక్ష్మి, కొర్సా అశ్విని, కట్టం కృష్ణ, కొమరం బాలకృష్ణ, వర్సా చిన్నారావు, మడకం నాగేంద్రబాబు, కొర్సా సునీత, మడకం చందు, పూజారి మోహన్‌రావు, పాయం తులసి తదితరులు పాల్గొన్నారు.



# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.





# కూనంనేని వెంటే కొత్తగూడెం ప్రజలు

- స్ట్రీట్ రానయలీ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా
- ప్రచార బాధ్యతలు స్వీకరించిన దుంపల దంపతులు

**కొత్తగూడెం, నవంబర్ 25 – ప్రభాతవార్త:** ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవకుడిగా అనునిత్యం అందుబాటులో ఉంటున్న కూనంనేని సాంబశివరావు వెంటే కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు నడిచేందుకు సిద్ధమవుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. కాంగ్రెస్, సీపీఎం, టీడీపీ, టీజేఎస్, ప్రజాపంథా పార్టీలు బలపరుస్తున్న సీపీఐ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిసూనత శనివారం కొత్తగూడెం పట్టణంలోని 28,29,30 వార్డుల పరిధిలోని దుర్గన్ బస్తీ, నెహ్రూబస్తీలలో స్ట్రీట్ ర్యాలీ నిర్వహించారు. అనంతరరం శేషగిరిభవన్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. కూనంనేనికి రోజురోజుకు జనాధరణ పెరుగుతోందని, ప్రజల మనిషిగా ఉండే కూనంనేనిని చట్టసభకు పంపేందుకు జనం నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఎవరెన్నీ కుయుక్తులు పన్నినా కూనంనేని గెలుపును ఆపలేరని స్పష్టం చేశారు. దుంపల రాజేష్, మాజీ కౌన్సిలర్ దుంపల అనురాధ దంపతులు ఆధ్వర్యంలో జరిగని కార్యక్రమంలో సుమన్, సరోజిని, శ్రీనివాస్, రాబర్ట్, రాము, రూప, కల్యాణి, మహారాణి, సరోజ, మైనార్టీ నాయకులు నయీం ఖురేషి, సలిగంటి శ్రీనివాసే, లాల్‌సింగ్, జహీర్, యాకూబ్‌పాషా, బడే బచ్చా, రియాజ్, ముక్తియార్ పాల్గొన్నారు.

# జోరుగా సాగిన కూనంనేని ప్రచారం





- భారీగా తరలివచ్చిన జనం

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 25 – ప్రభాతవార్త:** ఈ నెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో భాగంగా శనివారం కాంగ్రెస్, టీజేఎస్, టీడీపీ, సీపీఎం, ప్రజాపంత, బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు లక్ష్మీదేవిపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. మండలంలోని సీతారాంపురం, కారుకొండ, గడ్డిగుట్ట, గౌండ్ల రామవరం, హోలీతండా పలు గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలతో మమేకమై వారి కుటుంబ బాగోగులు తెలుసుకుంటూ ప్రచార పర్వాన్ని ముందుకు సాగించారు. వచ్చేది కాంకగ్రెస్ ప్రభుత్వమేనని, టీఆర్ఎస్‌కు ఈ నెల 30తో తెలంగాణలో ప్రజలు చరమగీతం పాడుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు ప్రతీ గడపకు చేరుతాయని అన్నారు. ఈ నెల 30న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కంకికొడవలి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏనుగుల అర్జున్‌రావు, చంద్రగిరి శ్రీనివాసరావు, గోవిందు, యాసారపు నరసింహారావు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## తనిఖీల్లో రూ.2.96 కోట్ల నగదు సీజ్ : కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 25 – ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా తనిఖీల్లో రూ.2 కోట్ల 96 లక్షల 60 వేల నగదు సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. పట్టుబడిన నగదుకు సంబంధించి తగిన ఆధారాలతో జిల్లా గ్రీవాన్స్ కమిటీ పరిశీలన తర్వాత రూ.2 కోట్ల 58 లక్షల 93 వేలు విడుదల చేసినట్లు ఆమె చెప్పారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సీ విజల్ యాప్ ద్వారా 222 ఫిర్యాదులు, 1950టోల్ ఫ్రీ నెంబర్ 2750 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు వినియోగించుకోవాలని అన్నారు.

## నియోజకవర్గాలకు ఈవీఎంలు పంపిణీ : కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 25 – ప్రభాతవార్త:**



జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు మొత్తం 312 ఈవీఎంలు ఇస్తున్నామని కలెక్టర్ ప్రియాంక ఆల చెప్పారు. పినపాకకు 68, ఇల్లెందుకు 75, కొత్తగూడెం కు 113, అశ్వారావుపేటకు 13, భద్రాచలంకు 26 మొత్తం 312 ఈవీఎంలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈవీఎం గోదాంను ఆమె తనిఖీ చేశారు. ఈవీఎం కమీషనింగ్‌లో సమస్యలు రావడం పట్ల అధనంగా అన్ని నియోజకవర్గాలకు ఈవీఎంలు ఇస్తున్నట్లు చెప్పారు. 30 శాతం రిజర్వులో ఉండాలని అన్నారు. అనంతరం ఈవీఎంలు ర్యాండమైజేషన్ నిర్వహించారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకన్న పోలింగ్ సిబ్బంది





- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 25 – ప్రభాతవార్త:** పోలింగ్ విధులు కేటాయించిన సిబ్బంది అందరూ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. మొత్తం 939 మంది పాల్గొని ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల్లో తమ ఓటుహక్కును వినియోగించుకన్నారు. కొత్తగూడెంలో 211 మంది, అశ్వారావుపేటలో 221 మంది, భద్రాచలంలో 81 మంది, ఇల్లెందులో 118 మంది, పినపాకలో 308 మంది పాల్గొన్నారన్నారు.

## జిల్లాకు అదనంగా 500 ఈవీఎంలు కేటాయింపు: కలెక్టర్



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 25 – ప్రభాతవార్త:** జిల్లాకు అధనంగా నల్గొండ నుంచి 300, ఖమ్మం జిల్లా నుంచి 200 మొత్తం 500 ఈవీఎంలు కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల చెప్పారు. ఎన్నికల సంఘం కేటాయించిన 500 యూనిట్లు శనివారం రాత్రి జిల్లాకు చేరుకున్నాయని, జిల్లాకు చేరుకున్న వాటిని ప్రాథమిక స్థాయి మొదటి దశ చెకింగ్ నిర్వహించి ఆయా నియోజకవర్గాలకు పంపనున్నట్లు ఆమె చెప్పారు. రిజర్వుడ్‌తో పాటు ఈవీఎంలు అవసరమైన నియోజకవర్గాలకు వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఈసీఐఎల్ ఇంజనీర్లు తనిఖీ తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో పటిష్ట భద్రత మధ్య ఈవీఎం గోదాములో భద్రపర్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నుంచి రజాక్, సీపీఎం నుంచి సలీం, కాంగ్రెస్ నుంచి సంతోష్‌లు పాల్గొన్నారు.







## స్మార్ట్ కిడ్జ్‌లో ఓటు అవగాహన ర్యాలీ

**ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 25 :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు శనివారం ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల చిన్నారులు ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ ప్లకార్డులతో ఈ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి చిన్నారులు నిర్వహించిన ఈ ర్యాలీ నగర పురవీధులలో ఓటర్లకు అవగాహన కల్పించేలా ప్రదర్శన జరిపారు. తొలుత పాఠశాల చిన్నారులు ఓటు ఆన్ నవంబర్ 30 అనే అక్షరాల ఆకారంలో కూర్చొన్న ప్రత్యేక ప్రదర్శన అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ ర్యాలీని ప్రారంభించిన పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఓటు వజ్రాయుధమని, సమాజ గతిని మార్చే ఆయుధం ఓటు హక్కుకు ఉందన్నారు. ఈ నెల 30న జరిగే ఓట్ల పండుగలో ఓటర్లందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇవిఎం వివిప్యాట్ గోడౌన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



**ఖమ్మం,నవంబర్ 25, ప్రభాతవార్త :** నూతన కలెక్టరేట్ ఆవరణలో రూ.278 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇవిఎం, వివిప్యాట్ గోడౌన్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ శనివారం ప్రారంభించారు. ఇవిఎం ల భద్రతా అవసరాలు, ఇవిఎం ల ఫస్ట్ లెవల్ చెకప్ తదితర ఆవసరాలకు నూతన గోడౌన్ ను ఉపయోగించనున్నటు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల అనంతరం 5 నియోజకవర్గాల ఇవిఎం లు భద్రపర్చనున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా గోడౌన్ అంతా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, జెఇ విశ్వనాథ్, కలెక్టరేట్ ఏవో అరుణ,ఎన్నికల విభాగ పర్యవేక్షకులు రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఈవీఎం, వీవీపాట్స్ కమీషనింగ్ ప్రక్రియ పూర్తి

## పినపాకలో 1,98,402 మంది ఓటర్లు.. 244 పోలింగ్ కేంద్రాలు

### పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 25 :** ఈ నెల 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవీఎంలు, వీవీ పాట్స్‌ల కమీషనింగ్ ప్రక్రియ పూర్తి చేసినట్లు పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. ఆయన శనివారం మణుగూరు కో-ఎడ్యూకేషన్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం వద్ద నిర్వహించిన ఈవీఎం, వీవీ పాట్స్ కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో 1,98,402 మంది ఓటర్లు ఉన్నారని, ఇందుకోసం 244 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది పీవో, ఏపీవో, ఓపీవోలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇటీవల 80 సంవత్సరాలు పైబడిన వయో వృద్దులకు, దివ్యాంగులకు ఇంటి వద్దనే హోం ఓటింగ్ నిర్వహించినట్లు 108 మంది ధరఖాస్తులు చేసుకున్నారని వారికి ఇంటి వద్దకు వెళ్లి హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించినట్లు 108 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థుల ప్రదర్శన




**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 25 :** అశ్వాపురం మండలంలో మణుగూరు ఎస్టీ గురుకులం డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రదర్శన నిర్వహించారు. సమాజంలో స్త్రీ ఔనత్యాన్ని చాటిచెప్పే విధంగా కళాశాల నుండి మిట్టగూడెం, కళ్యాణపురం గ్రామాలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జి.స్వప్న కుమారి మాట్లాడుతూ స్త్రీలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. స్త్రీలకు సమాజంలో రక్షణ కల్పించాలని అన్నారు. స్త్రీలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుజాత, ఎన్ఎస్ఎస్ పీవో ఎం.మనీష, ఎన్ఎస్ఎస్ బృంధం, అధ్యాపకలు తదితరులు పాల్గొన్నారు.

# 20కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

**అశ్వాపురం, నవంబర్25, ప్రభాతవార్త.** బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలకు ఆకర్షితులై పలుపార్టీల నుండి శనివారం మనుబోతులపాడు పంచాయతీలోని వేములూరులోని పొడియం నాగేశ్వరరావు గుంపులో పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి రేగా కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలు గడపగడపకూ అందుతున్నాయన్నారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి మరోమారు పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 25 :** ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని భగత్‌సింగ్ నగర్ గ్రామంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో పాల్గొని మాట్లాడారు. తొలుత గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి మాట్లాడారు. మణుగూరు పీహెచ్‌సీ నందు టీ హబ్ ద్వారా అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, రామలక్ష్మీ, రమణ, రవి, రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# పినపాకలో 443 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగం

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 25 :** ఈ నెల 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శనివారం పినపాక నియోజకవర్గంలో 443 మంది తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు, పీవో, ఓపీవోలు, పోలీసు అధికారులు, మైక్రో అబ్జర్వర్లు కోసం తమ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు మణుగూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాట్లు చేశారు. పినపాక నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగిన పీవో, ఓపీవోలు, మైక్రో అబ్జర్వర్లు, పోలీసు అధికారులు, న్నికల విధులు నిర్వహించే అధికారులతోపాటు ఇతర నియోజకవర్గాలకు చెందిన వారు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 443 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల విభాగం అధికారులు తెలిపారు.






# బాధితులకు సెల్‌ఫోన్లు అందజేత

**అశ్వాపురం, నవంబర్25, ప్రభాతవార్త.** మండల పరిధిలోని జగ్గారం బీజీ కొత్తూరు గ్రామాలకు చెందిన ఇద్దరు యువకులు తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. వారు మీ సేవ కేంద్రంలో సీఈఐఆర్ పోర్టల్‌లో ఆన్‌లైన్ చేయగా ఛేదించిన పోలీసులు శనివారం సీఐ రవీందర్ బాధితులకు సెల్‌ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు మీ సేవ కేంద్రాలలో సీఈఐఆర్ పోర్టల్‌లో ఆన్‌లైన్ చేసుకోవాలని సూచించారు.




# ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

**జనగామ టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త :** ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ బాధ్యతా యుతంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని స్వీప్‌నోడల్ ఆఫీసర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. శనివారం జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని జనగామ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్స్ (జిప్స్)లో కేంద్ర సమాచార మంత్రిత్వశాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యునికేషన్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటుహక్కు వినియోగంపై చైతన్య కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ ఆఫీసర్ వినోద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటుహక్కు వినియోగించు కోవాలని కోరారు. రాజుల కాలంలో ఓటుహక్కు కేవలం కొన్ని వర్గాలకు మాత్రమే ఉండేదని గుర్తుచేస్తూ ప్రస్తుత అర్హులైన పౌరులందరికి ఓటుహక్కు రాజ్యాంగం ద్వారా కల్పించబడిందని తెలిపారు. 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఏడాదిలో నాలుగుసార్లు ఓటుహక్కు నమోదుకే అవకాశం ఉంటుందన్నారు. ఫీల్డ్ పబ్లిసిటి ఆఫీసర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో అత్యంత విలువైనది ఓటుహక్కు అని తెలిపారు. యువత ఓటుహక్కుపై అవగాహన కలిగి ఉండి ఓటుహక్కు వినియోగి ంచుకోవాలని, ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనే విధంగా తమతోటి వారిని సైతం చైతన్యం రచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీపీఆర్వో పి.రాజేంద్రప్ర సాద్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.బి.విజయ్ కుమార్‌రెడ్డి విద్యార్థులనుద్దేశించి ఓటు వినియోగం, ప్రాముఖ్యతపై ప్రసంగిం చారు. అనంతరం




ఓటుహక్కు వినియోగం సమా జంలో యువత పాత్ర నే అంశంపై ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రసంగాలకు బహుమతులు ప్రధానం చేశారు. అంతకుముందు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఓటు ప్రాధాన్యతపై కార్యక్రమాలు నిర్వహించి కరపత్రా లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎ.రాము, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సౌత్ వెస్ట్‌జోన్ రెస్లింగ్ టీంల ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25
ప్రభాతవార్త :

ఈనెల 28నుంచి డిసెంబరు 1వ తేదీల మధ్య పంజాబ్‌రాష్ట్రం, మొహాలిలోని చండీగడ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించు సౌత్ వెస్ట్‌జోన్ రెస్లింగ్ (పురుషులు, మహిళల) లో పాల్గొను విశ్వవిద్యాలయం టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు తెలిపారు. వీరిలోరెస్లింగ్ (ఫ్రీస్టైల్ పురుషుల)జట్టులో హన్మకొండ న్యూ సైన్స్ డిగ్రీ కాలేజీ నుంచి వి.భారత్, ఎస్.కార్తిక్, హన్మకొండ వాగ్దేవి కాలేజీనుంచి ఎస్.దిలీప్, ఎల్‌బి కాలేజ నుంచి బి.అఖిల్, కేయూ డిగ్రీ కాలేజీ నుంచి ఎస్.నితిన్, బి.అఖిల్, మణుగూరు



టీటీడబ్ల్యుఆర్‌డీసీ నుంచి ఎ.భానుప్రకాష్; అదేవిధంగా (ఫ్రీ స్టైల్ మహిళా) రెస్లింగ్ జట్టులో కొత్తగూడెం టీటీడబ్ల్యుఆర్‌డీసీ నుంచి ఎస్ మహేశ్వరి, కె.సంతోషి, ఈ.వెన్నల, కె.రేణుక, హన్మకొండ కిట్స్ కాలేజీ నుంచి జె.మాధూరి, యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుంచి షైక్ రెహన్, వరంగల్ వెస్ట్ టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ నుంచి కె. ఓంప్రశ్శాంతి, విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి పి.రమ్య, అదేవిధంగా రేస్లింగ్ గ్రేకో రోమన్ (పురుషుల) పోటీలలో హన్మకొండ న్యూసైన్స్ డిగ్రీ కాలేజీ నుంచి సిహెచ్. ప్రియతమ్, వాగ్దేవి డిగ్రీ కాలేజీనుంచి కె.అఖిల్, యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుంచి సయ్యద్ ముబీ న్, విశ్వవిద్యాలయ వ్యాయామ కళ్శాశాల నుంచి జీ.తిరుపతి, ఎస్.వినయ్‌కుమార్, మహబూ బాబాద్ శ్రీకేవిఎస్ డిగ్రీ కాలేజీ నుంచి ఎ.వినోద్ ఉన్నారు. వీరికి మేనేజర్‌గా బొల్లికుంట వాగ్దేవి వ్యాయామ కళాశాల పీడీ పి.లక్ష్మీపతి వ్యవహ రిస్తారని తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ టీ.శ్రీనివాసరావు వీరిని అభినందించారు.

## జాతీయ సాహస శిబిరానికి వాలంటీర్ల ఎంపిక



ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25
ప్రభాతవార్త :

ఈనెల 23నుంచి జనవరి 1వ తేదీల మధ్య హిమాచల్ ప్రదేశ్, ధర్మశాలలో నిర్వహించు జాతీయ సాహస శిబిరానికి కేయూ నుంచి పది మంది జాతీయ సేవా పథకం వాలంటీర్ (5గురు బాలురు, 5గురు బాలికలు)లను శనివారం జరిగిన ఎంపిక ప్రక్రియలో 150మంది వాలంటీర్ల నుంచి వీరిని ఎంపిక చేసినట్లు విశ్వ విద్యాలయ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాన్ని భారత ప్రభుత్వ కేంద్ర యువజన క్రీడల మంత్రిత్వ శాఖ, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమానికి రాష్ట్ర జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఠాకూర్ గీత విచ్చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్.ప్రవీణ్‌కుమార్, సిహెచ్.ప్రసన్నకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నాగార్జున ముదిరాజ్‌ని అసెంబ్లీకి పంపండి

-ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి

ప్రభాతవార్త-బాలసముద్రం:

వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎంసిపిఐయు అభ్యర్థిగా పోటీలో ఉన్న అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐ ఎఫ్‌డిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ గద్దం నాగార్జున ముదిరాజ్ కెమెరా గుర్తుకు ఓటు వేసి ప్రజలు గెలిపించాని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి పిలుపునిచ్చారు. శనివారం హన్మకొండ ఏనుగుల గడ్డ, గుడిబాండల్, టైలర్ స్ట్రీట్, కుమర్‌పల్లి, డబ్బల్ ఏరియాలలో డోర్ టూ డోర్ ప్రచారం చుశారు. ఈ కార్యక్రమంలో మాస్ సావిత్రి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని తరువాత అతిపెద్ద త్రినగరిగా ప్రసిద్ధి గాంచిన వరంగల్, హన్మకొండ, కాజీపేట నగరాలు పూర్తిగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి అని కాకతీయ కళా వైభవం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి నోచుకోలేదు అని కాజీపేట రైల్వే జంక్షన్ రోజు రోజుకు నిర్వీర్యం అవుతుంటే, కాజీపేట ఫ్యాక్టరీ ఏర్పాటులో నిర్లక్ష్యం జరుగుతున్న ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు పట్టించుకోవటంలో పూర్తిగా వైఫల్యం చెందారు అని, పారిశ్రామిక అభివృద్ధి లేకపోవడంతో నిరుద్యోగం ఈ ప్రాంతంలో స్వైర విహారం చేస్తున్నది అని కాకతీయ యూనివర్శిటీ, నిట్ లాంటి విద్యాసంస్థలు ఉన్నప్పటికీ వాటికి నిధులు అభివృద్ధికి తీసుకున్న చర్యలు శూన్యం అని వలన వచ్చి వేలాది మంది అసంఘటిత రంగంలో, భవన నిర్మాణ రంగంలో, అడ్డా



కూలీలుగా మారి దినం దినం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తీరు కిరాయి ఇండ్లలో ఉండి అద్దె చెల్లించలేక చాలిచాలని జీవితాలు గడుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎంసిపిఐయు ఎమ్మెల్యే అభ్యర్థి గద్దం నాగార్జున ముదిరాజ్, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసరెడ్డి, పార్టీ సభ్యులు జూలూరి ఇందూ, శేఖర్, గద్దం సుధారాణి, ఎస్‌కే సదానందం, సంధ్య, సుశీల, పొలబో యిన రాజు, జవాజీ బబుల్, గద్దం బాలకృష్ణ, గద్దం కోమల తదితరులు పాల్గొన్నారు.

## శారద విద్యాలయంలో మాక్ పోలింగ్



పరకాల, నవంబర్ 25, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని శారద విద్యాలయంలో మాక్ పోలింగ్ శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో కొంతమంది విద్యా ర్థిని, విద్యార్థులు నాయకులుగా నిలబడగా మిగతా విద్యార్థులు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు మార్క సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఓటింగ్ వయసు రాకముందే ఎన్నికల భావనను పరిచయం చేయడానికి మాక్ ఎన్నికలు నిర్వహించామన్నారు. ఈ ఎన్నికల్లో పాల్గొనే వారికి ప్రజాస్వామ్యం, ప్రభుత్వం పాత్రపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. యువ ఓటర్లను భవిష్యత్తులో బ్యాలెట్ వేయడానికి ప్రోత్సహించడంలో ఈ అనుభవం సహాయపడుతుంది అని అన్నారు. నేడు మంచి నాయకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత యువత మీద ఉందని ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఉండాలని దేశాభివృద్ధికి పాటుబడే నాయకులను ఎన్నుకోవాలని అవకాశం వస్తే మీరు భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చి అవినీతిమయమైన వ్యవస్థను మార్చాలని స్వార్థం రాజకీయ నాయకులను నృస్తివాచకం పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి దళితఫెడరేషన్ మద్దతు

పరకాల, నవంబర్ 25, ప్రభాతవార్త



పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీచేస్తున్న అభ్యర్థికి రేవూరి ప్రకాష్‌రెడ్డికి తన సంపూర్ణ మద్దతు అంటుందని ఆలిండియా దళిత్‌రైట్స్ ఫెడరేషన్ ప్రకటించింది. శనివారం సాయంత్రం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మోకినపల్లి జ్ఞానసాగర్, ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాజు మాట్లాడుతూ రాష్ట్రం కేసీఆర్ నియంత పోకడలను అనిచివేయాలని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు తాము కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి తప్పా మిగతా ఏ ప్రభుత్వం దేశ అభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పాటుపడలేదని మండిపడ్డారు. గత తొమ్మిది సంవత్సరాలుగా పరిపాలన నిర్వహిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులను కంపెనీలను తామే తెచ్చామంటూ చెప్పుకుంటున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ రాక్షస పాలన అంతమొందించాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీలతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్‌కు అండగా నిలవండి

-పరకాలలో పలు వార్డులలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే చల్లా సతీమణి జ్యోతి



పరకాల, నవంబర్ 25, ప్రభాతవార్త

గడిచిన పదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మంచి చేస్తున్న పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అండగా నిలవాలని ఆయన సతీమణి చల్లా జ్యోతి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని 21, 9వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు జ్యోతికి మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ పరకాల అభివృద్ధే మా అభిమతమని.. పరకాల నియోజక వర్గం మరింత అభివృద్ధి చేసేందుకు శ్రయశక్తుల కృషి చేస్తామన్నారు. 2014కు ముందు, తర్వాత ఎలా ఉందో ప్రజలు ఒకసారి మనస్సు పెట్టి ఆలోచించి చూడాలని కోరారు. పరకాల పట్టణం దశదిశగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా శ్రమిస్తున్నట్లు తెలిపారు. గతంలో పట్టణవాసులు ఎదు ర్కుంటున్న ఎన్నో సమస్యలు పరిష్కరించమన్నారు. ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారాలతో ప్రజల్లోకి వస్తున్న వారి పట్ల అప్ర మత్తంగా ఉండాలన్నారు. గడపగడపకు వెళ్లి బొట్టుపెట్టి చల్లా ధర్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌లకు పోస్టల్ బ్యాలెట్

పరకాల, నవంబర్ 25, ప్రభాతవార్త



పోలింగ్ శాతం పెంచే చర్యల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం జర్నలిస్ట్‌లకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించింది 30న జరిగే తెలంగాణ శాసనసభ ఎన్నికల సందర్భంగా అమల్లోకి తెచ్చింది. ఎన్నికలలో ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా జర్నలిస్ట్‌లు కూడా విధి నిర్వాహణలో ఉంటున్నందున వారికి కూడా పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించింది. సీనియర్ జర్నలిస్ట్ ఇండియన్, జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మెండు రవీందర్‌కు పరకాలలో ఓటు ఉంది. వరంగల్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్ జారీ చేశారు. శనివారం పరకాల సహాయ రిటర్నింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## కుంకుమేశ్వరాలయంలో అన్నదానం



పరకాల, నవంబర్ 25, ప్రభాతవార్త

పరకాల పట్టణంలో ప్రసిద్ధ శ్రీకుంకుమేశ్వర దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆకాశ దీపోత్సవం, మహాఅన్నదాన కార్యక్ర మం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. ఆలయ పూజారి కోమళ్ళపల్లి సంపత్‌కుమార్‌శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజే శారు. కార్తీక మాసం నిత్య అన్నదాన కార్యక్రమాల్లో భాగంగా శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో మహాఅన్నదానం అల్పాహార దాత గోరంటల రాజ్యలక్ష్మీ- శంకర్‌లింగం దంపతులు భక్తులకు అందించారు. వంశానుగత అర్చకులు కోమళ్లపల్లి నాగభూషణశర్మ, భక్తులు పాల్గొన్నారు.

# బిజెపి కాంగ్రెస్‌లది కుర్చీల కొట్లాట





**-బిఆర్ఎస్‌ది అభివృద్ధి తండ్లాట**

**-అధికారంలోకి రాగానే నెక్కొండను మున్సిపాలిటిగా అప్‌గ్రేడ్ చేద్దాం -మంత్రి హరీష్‌రావు**

**నెక్కొండ, నవంబర్ 25, ప్రభాతవార్త**

బిజెపి, కాంగ్రెస్‌లది కుర్చీల కోసం కొట్టాల అని కాని బిఆర్ఎస్ ది మాత్రం ప్రజాభివృద్ధి తండ్లాట అని మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం నర్సంపేట నియోజకవర్గం నెక్కొండలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన రెడ్డికి మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోలో హరీష్‌రావు పాల్గొని మాట్లాడుతూ మన మీటింగులకేమో ఇసుకేస్తే రాలనంత జనం వస్తుంద్రు. రాని సీఎం పదవి కోసం కాంగ్రెస్‌లో కొట్లాట చూస్తున్నామన్నారు. కరోనా కాలంలో మన దగ్గర పైసలు లేక రైతు బంధు కుదరదని అధికారులు చెప్పింద్రు. కాని కేసిఆర్ ఒప్పుకోలే. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు బంద్ పెట్టి అయినా సరే రైతులకు రైతుబంధు పెట్టాలని కరాఖండిగీ చెప్పిండు. మన ఇంటోడు కేసిఆర్ కావాలా? లేక మరక పడ్డోడు రేవంత్‌రెడ్డి కావాలా? అన్నారు. ఈ గడ్డ మీద పుట్టిన బీఆర్ఎస్ కావాలా? ఢిల్లీలో పుట్టిన జాతీయ పార్టీలు కావాల్నా? కేసిఆర్‌ని శాసించేది. మీదరు. బీఆర్ఎస్ పార్టీని నడిపేది మీదు. రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డిలను ఢిల్లీలో ఉండే బాసులు నడిపిస్తారు. మా కమాండ్‌తో నడిచే కేసిఆర్ కావాలా? ఢిల్లీ రిమోట్‌తో నడిచే కాంగ్రెస్, బిజెపిలు కావాలా? తెలంగాణ వచ్చిన తర్వాత రెండు పంటలు పండిందా లేదా? కర్ణాటక గెలిచినంక కాంగ్రెసోళ్లు ఒడ్డున పడ్డారు. ఇప్పుడు సమస్య వచ్చి ఎవరిని అడగాలో తెలియక అక్కడోళ్లు పరేషన్ అవుతున్నారన్నారు. మొన్నటి వరకు మోడల్ అని చెప్పి ఇప్పుడు మాట మార్చింద్రు కాంగ్రెస్ లీడర్లు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంట్ 10 హెచ్‌పీ మోటర్ అంటడు. ఆయనకు దమాక్ ఉందా అసలన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి రిస్క్‌లో పడొద్దు తర్వాత మమ్మల్ని అడగొద్దన్నారు. రిస్కు వద్దు కారుకు ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ ప్రతి రైతుకు ఏడాదికి 15వేలు ఇస్తాం అంటుంది. కాని కేసిఆర్ ఎకరాకు 16వేలు ఇస్తా అన్నడు. ఎన్నికల కమీషన్ రైతుబంధు నిధుల విడుదలకు అనుమతినచ్చింది. సోమవారం పొద్దున చాయ్ తాగే వరకు మీ ఫోన్లు టింగు టింగుమంటాయన్నారు. దేవుడు మన తరుపున ఉన్నాడు. రైతులకు డబ్బు ఇవ్వడం న్యాయమేనని దీవించిండు. ఎస్టీలకు పదిశాతం రిజర్వేషన్లు, తండాలు గ్రామపంచాయతీలు నల్లాల ద్వారా నీళ్లు రోడ్డు వేయించినం, రైతుబుందుకు ఇచ్చినట్లు రుణమాఫికి కూడా అనుమతి ఇస్తే అది కూడా చేసేస్తాం. ఒకవేళ అనుమతి రాకపోతే మళ్లి వచ్చేది కేసిఆర్ కాబట్టి వడ్డీతో కలిపి మాఫీ చేస్తామన్నారు. రైతుబంధు కింద ఇప్పటి వరకు 80వేల కోట్లు ఇచ్చాం. అలాంటిది మిగిళిన రుణమాఫి నాలుగు వేల కోట్లు ఇవ్వలేమా అన్నారు. ఇళ్ల జాగాలు లేని వారికి జాగ ఇచ్చి ఇల్లు కూడా కట్టిస్తామని హామి ఇస్తున్నామన్నారు. కరోనా వల్ల కొంత ఇబ్బంది ఏర్పడింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మళ సీతారామన్ మొన్న వచ్చి క్లారిటీ ఇచ్చిందన్నారు. బోరుబావుల కాడ మీటర్లు పెట్టలేదని, 28వేల కోట్లు ఆపేసినామాని స్పష్టం చేసింది. కేసిఆర్ 28వేల కోట్లు వదులుకున్నాడు కాని మోటర్లకు మీటర్లు పెట్టలేదన్నారు. గొంతులో ప్రాణం ఉండగా రైతులకు మీటర్లు పెట్టనివ్వనని తెగేసి చెప్పిన కేసిఆర్‌ను మనం కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ మార్పు కావాలి అంటున్నారు. ఏ మార్పు కావాలి రెండు వేల ఫించన్‌ను 200 చేస్తారా? 24గంటల కరెంటు తీసి మూడు గంటలు కరెంటు ఇస్తారా. ఈ మార్పు మనకు కావాలా. నాడు బొంబాయికి వలుసలు ఉండేవి, నేడు ముంబాయి ఛత్తీస్‌ఘడ్ నుంచి నాట్లు వేస్తున్నారు. ఇది అసలు సిసలు కేసిఆర్ తెచ్చిన మార్పులన్నారు. గిరిజనులు అడిగినవన్ని చేసినాం. ఇక ఒక్కటి బాకీ ఉన్నామన్నారు. ఈ సారి బీఆర్ఎస్ గెలిస్తే గిరిజన బందు ఇచ్చికాపాడుకుంటాం. తెలంగాణ వచ్చిన తర్వాత కేసిఆర్ పేకాట క్లబ్బులు బందు చేసిండు. గతంలో పేకాట వళ్ల ఎన్నో సంసారాలు కరాబు అయ్యాయన్నారు. కాంగ్రెస్ మళ్లీ వస్తే గల్లీకో పోకాట క్లబ్బు తెచ్చి మహిళల పుస్తెలతాడు తెంపుతుంది. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలు వారి సొంత రాష్ట్రాల్లో గెలిచింది. కేవలం రెండు సీట్లే వారు వచ్చి మనల్ని మోసం చేయాలని చూస్తే మనం మోసపోదామా? సొంత రాష్ట్రంలో ప్రజలు బండకేసి కొట్టింద్రు, మీరు పనికిరారని అక్కడి ప్రజలు తరిమేసింద్రు. ప్రజలే హైకమాండ్ అనుకొని కేసిఆర్ పనిచేస్తుండు. ఒక్కసారి అని కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడుతాం. మొత్తం తెలంగాణ జిల్లా కేంద్రంలో కాకుండా మెడికల్ కాలేజి ఉన్నది కేవలం నర్సంపేటలోనే అన్నారు. నర్సంపేటలో బిఆర్ఎస్ గెలువంగానే నెక్కొండను మున్సిపాలిటీగా జీవో జారి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, ఫ్యాక్స్ చైర్మన్లు మారం రాము, జలగం సంపత్‌రావు, కొమ్ము రమేష్‌యాదవ్, అబ్దుల్‌నబి, సంగని సూరయ్య, కొణిజేటి బిక్షపతి, తోట సాంబయ్య, గుంటుక సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో 23వ మండల పూజ మహోత్సవం



**నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవంలో 10వ రోజు కొనసాగిస్తూ దాతలుగా అజ్మీరా కార్తీక్ స్పందన, గట్ల సాయిరాం నవ్యశ్రీ, కుప్ప సంతోష్ కుమార్ శ్రీలేఖల కుమారుడు విష్ణు, గట్టు రమేష్ ధనలక్ష్మి, కొణతం శ్రీనివాస్ రెడ్డి, అనితలు పెళ్లిరోజు, జన్మదిన శుభాకాంక్షల సందర్భంగా అయ్యప్ప స్వామి విగ్రహానికి అభిషేకాలు జరపగా నైవేద్యం సమర్పించి మాలధర స్వాములకు భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఎలక్షన్ పర్వదిన సందర్భంగా భక్తులు మాలధర స్వాములు తక్కువ సంఖ్యలో ఉన్నారు. తదుపరి మాల సమయం ఉంటుంది. 41 రోజు దీక్ష భక్తులు అధిక సంఖ్యలో మాల ధరించి ఆలయాన్ని సర్వశింప చేయాలని కోరుతూ సోమవారం కార్తీక పౌర్ణమి రోజు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు దంపతులు కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ ఆలయ పుర:నిర్మాణానికి ప్రతి ఒక్క భక్తులు తమ వంతు అనేక విధాలుగా సహకరిస్తూ ఆలయ అభివృద్ధికి తోడ్పాలని ఆలయ మహా అన్నదానంలో నైవేద్యం స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకర్ రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, శింగిరికొండ వేణు గోపాల్ గుప్తా, భూపతి రాజశేఖర్, కాట రఘు, కొల్లూరు లక్ష్మినారాయణ, ఆలయ అర్చకులు దేవిష్ మిశ్రా, తివారి సాహు, గురుస్వాములు, దేవాలయ కమిటీ సభ్యులు, ఆలయ గుమస్తాలు, వంటశాల గోపి లక్ష్మి బృందం దేశి రాము, పూల శ్రీధర్, మాలాదర స్వాములు, దాతలు బంధుమిత్రులు, నర్సంపేట పలు గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు బంధు పథకానికి ఓకే చెప్పిన ఈసీ



**-సంబరాల్లో మునిగిన నర్సంపేట ప్రజలు**

**నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త**

రైతు బంధు పథకముకు ఈసి ఓకే చెప్పారని నర్సంపేట నియోకవర్గ ప్రజలు సంబరాల్లో మునిగారని 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ తెలిపారు. శనివారం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి కొరకు ముమ్మరంగా 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం చేసినటువంటి పనులను వివరిస్తూ, రైతుల పట్ల కేసీఆర్ మనసున పుట్టిన టువంటి ఆలోచన రైతు బంధు పథకం. అటువంటి పథకమును అడ్డుకొని కాంగ్రెస్ నాయకులు చేసినటువంటి ఫిర్యదు మేరకు ఎలక్షన్ కమిషన్‌తో రైతుల యొక్క బాధలను వివరించి అట్టి ఆర్థిక సహాయం రైతులకు మనం చేయడం అది మన బాధ్యత అని తెలుపగా ఎలక్షన్ కమిషన్ రైతు బంధును విడుదల చేసిన క్రమంలో కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ మరియు రైతులకు శుభాకాంక్షలు తెలుపుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవ తీసుకొని నర్సంపేటకు తీసుకుని వచ్చినటువంటి అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఈవీఎం(ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)లో నాలుగవ నంబరు గుర్తుపై ఏ విధంగా ఓట్ చేయాలో వార్డులోని ప్రజలకు గడపగడకు తిరిగి వివరంచి సుదర్శన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం కౌన్సిలర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, కృష్ణ, శెర్ల శ్రీనివాస్, చల్ల కరుణాకర్, దోనాల రవి, నాడెం ఇందిరా, కొమ్మ స్వరూప, ఇనిగాల పద్మ, కందిమల్ల వెంకటలక్ష్మి, ఇప్ప పద్మ, కుక్కల మల్లయ్య, మానగాని చంద్రమౌళి, వల్లాల జనారధన్, నాగిశెట్టి ప్రవీణ్, గ్యార శ్రీకాంత్, పస్తం హనుమంతు, పస్తం రాము, నాడెం సాంబయ్య, అవుల శ్రీకాంత్, మద్దెల రాజు, శీలం శ్రీను, చల్ల నారాయణ, అశోక్, అకాస్, రాజేందర్, సాయి, రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుడిలా పాటుపడాలి



**దుగ్గొండి, నవంబర్ 25, ప్రభాతవార్త**

ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పీజీతండా గ్రామం నుండి. వివిధ పార్టీలకు చెందిన పలువురు పెద్ది సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగమ్మ, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సర్పంచ్ మంగమ్మ, నాయకులు రమేష్, శ్రీనివాస్, రాజశేఖర్, రాంధన్, రవి, సల్మాన్, సరియా, బావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా వ్యతిరేక విధానాల పార్టీలకు గుణపాఠం చెప్పండి**

తెలంగాణ రాష్టంలో ప్రజా వ్యతిరేక అనుసరిస్తున్న రాజకీయ పార్టీలను ఎన్నికల్లో ప్రజల గుణపాఠం చెప్పాలని ప్రజా పందా డివిజన్ నాయకులు తేజ నాయక్ అన్నారు . దేశంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీన దేశవ్యాప్తంగా కులాల మధ్య మతాల మధ్య వైరుధ్యాలు సృష్టించి పబ్బం గడుపుకుంటుందని. ఆయన ఆరోపించారు.

# కస్తూర్భాలో విద్యార్థినీలకు అవగాహనా సదస్సు



**చెన్నారావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త**

జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకొని జయముఖి ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మండలంలోని కేజీబీవీలో రుతుస్రావం- పరిశుభ్రత అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫార్మా డీ విద్యార్థినీలు మాట్లాడుతూ రుతుస్రావం అనేది ఒక సహజ సిద్ధమైన శరీర లక్షణం ఈ విషయంలో ఆడపిల్లలు ఎలాంటి జాగ్రత్తలు ఆహార నియమాలు పాటించాలో అవగాహన కల్పించారు. అలాగే శానిటరీ ప్యాడ్స్ వాడడం వలన కలిగే ప్రయోజనాలు, హ్యాండ్ వాషింగ్ యొక్క ప్రాముఖ్యత ఆ సమయంలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో అశ్విన్‌కుమార్, పాఠశాల సీఆర్‌టీ ఉపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, సుజాత, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కు వినియోగించాలి






కారేపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త : ప్రజాస్వామ్య పరిరక్షణలో వజ్రాయుధం లాంటిదని ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మిట్ట కోటి సింహాచలం అన్నారు శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోట సింహాచలం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రాణి కోటి జీవులకు ప్రాణవాయువు ఎంత అవసరమో, ప్రజాస్వామ్య మనుగడ కు ఓటు అంతే అవసరం అని తెలియజేసారు. డబ్బులు, మద్యం వంటి ప్రలోభాలకు ఆశించకుండా నిజాయితీగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలియజేసారు. తల్లిదండ్రులుకు, మీ గ్రామస్తులు అందరూ ఓటు హక్కు వినియోగించునేలా చూడాలని సూచించారు. ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు అనేక మార్పులు చేపడుతూ, వివిధ రకాల సదుపాయాలను అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. సీక్రెట్ బ్యాలెట్ విధానాన్ని అనుసరిస్తూ, 80 ఏండ్లు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులు తమ ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటును కల్పించిందన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ సేవాపథకం అధికారులు జయప్రకాశ్, అధ్యాపకులు మల్లిక, దుర్గాప్రసాద్, వనిత, రమ, లక్ష్మీ నారాయణ, యాకయ్య, రాంబాబు, ఖాసీం, బాబురావు, కవిత, కృష్ణవేణీ, పాషా, సుధీర్, సతీష్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# దళారుల వలలో పడి పత్తి రైతులు మోసపోవద్దు

## - ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్





కారేపల్లి,నవంబర్ 25, ప్రభాతవార్త : రైతులు తమ పత్తిని తక్కువ ధరకు దళారులకు అమ్మి మోసపోవద్దని ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్ అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలోని కారేపల్లి టు ఇల్లందు రైల్వే గేట్ సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మి ప్రియ కోటెట్స్ జిన్నింగ్ మిల్లు లో సీ.సీ.ఐ రైతుల వద్ద పత్తి కొనుగోలు చేసుకుంటుందని అన్నారు. సమీప మండలాల ప్రాంతాలలో ఉన్న రైతులు ఇంటి వద్ద దళారులకు అమ్మకుండా గిట్టుబాటు ధర దక్కాలంటే సీ.సీ.ఐ కి అమ్మాలని, ఈ ప్రాంత రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సి.సి.ఐ కి పత్తి కొనుగోలు చేయాలనుకున్న రైతు బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు లింక్ అయి ఉన్న దాలే దా... ఈ వెబ్ సైట్ లో ఇట్టి లింక్ ద్వారా మీ ఫోన్లో పరిశీలించుకో వచ్చన్నారు. సీ.సీ.ఐ కి పత్తి కొనుగోలు చేసిన రైతు ఖాతాలలో డబ్బులు జమవుతాయని అన్నారు. సీ.సీ.ఐ కి దళారులు అమ్మే అవకాశం ఉండదని, ప్రతి రైతు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ తప్పని సరి అని అన్నారు. మండలంలో పత్తి సాగు చేసే రైతుల ఆధార్ కార్డు వ్యవసాయ శాఖ కార్యాలయంలో జమ అయి ఉంటుందని, ఆ రైతుల దగ్గరనే పత్తి కొనుగోలు చేసుకుంటామని తెలిపారు. ఏ రైతు ఎంత సాగు చేస్తున్నాడో అంతే పత్తి కొనుగోలు చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సి.సి.ఐ పత్తి కొనుగోలు అధికారి కిరణ్ పురోహిత్, వ్యవసాయ శాఖ సిబ్బంది రంజిత్, మధు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వైరా,నవంబర్25,ప్రభాతవార్త: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల సమ్మె తప్పదని భవన నిర్మాణ కార్మికులకు బిచ్చగాళ్ళ కంటే హీనంగా చూస్తున్న కార్మికశాఖ మంత్రి రోజురోజుకు కొత్త నిబంధనలు ప్రవేశపెడుతున్నారని బయోటెక్ విధానాలను పెట్టారని, కాని దీనిపై తలెత్తుతున్న సమస్యలను గుర్తించకుడా కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని గారపాటి అశోక్ అన్నారు. వారికి రావాల్సిన ప్రభుత్వం నుండి పింఛన్‌లు, పెళ్లయిన తర్వాత వచ్చే నగదును సంవత్సరాలబడి ఆపుతున్నారని తెలియజేశారు. అనేక విధాలుగా వచ్చే డబ్బులను మధిర ఏఎల్ చంద్ర కార్యాలయానికి పంపిచన గాని వారు మీసేవలో చూసుకోవాలని పేర్కొన్నారు. నెల్లూరు రెండు రోజులు రావడం వలన ఇచ్చే ఫైళ్ళను కుదురుతుందని తెలియజేశారు. ఖమ్మం డిఎల్ స్పందించని పక్షంలో వైరా మండల ప్రైవేటు ఎలక్ట్రిషన్ సంఘం ఆధ్వర్యంలో డిజి కార్యాలయం ముట్టడిస్తామని చేపడతామని సంఘం అధ్యక్షులు గారపాటి అశోక్ ఓ ప్రకటనలో తెలియజేశారు.




## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్



ప్రభాతవార్త, సూర్యాపేట : జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెబ్ కాస్టింగ్ ప్రక్రియకు అధికారులు అధిక ప్రాధాన్యత కల్పించారు. జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్, పోలీస్‌శాఖ అధికారులు, సిబ్బంది సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టిసారించారు. జిల్లాలోని 375 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 30న జరగనున్న పోలింగ్ లోపలి భాగంలో 667 వెబ్ కెమెరాలు, బయటి ప్రాంతాల్లో 222 కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సూర్యాపేట నియోజకవర్గంలోని 151 పోలింగ్ కేంద్రాల్లో లోపల, బయట 39 వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో లోపల 189, బయట 70 వెబ్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో లోపల 172, బయట 59 వెబ్ కెమెరాలు అమర్చనున్నారు. అదే విధంగా కోదాడ నియోజకవర్గంలో లోపల 155, బయట భాగంగా 54 వెబ్ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో మొత్తంగా 889 వెబ్ కెమెరాలను ఏర్పాటు చేసే దిశగా అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. సంబంధిత ఏజెన్సీలతో సత్వర ఏర్పాట్లకు అధికారులు ఆదేశించారు. 667 కెమెరాల వెబ్ కాస్టింగ్ జిల్లా ఎన్నికల అధికారి, ఆర్‌వోల పరిధిలో ఉంటుంది. 222 వెబ్ కెమెరాల కాస్టింగ్ పోలీస్ శాఖ పరిధిలో ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ఆయా నియోజకవర్గాల్లో ముందస్తుగా బిఎల్‌వోలకు వెబ్ కాస్టింగ్‌పై శిక్షణ ఇవ్వనున్నారు. సూర్యాపేటలోని ఎసీ వ్ ఇంజనీరింగ్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను శనివారం కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక పరిశీలించారు. ఇతర జిల్లాలకు చెందిన సిబ్బంది, పీవో, ఏపీవో, ఓపీవో, సూక్ష్మ పరిశీలకుల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను వారు పరిశీలించిన అనంతరం ఏర్పాట్ల విషయమై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బంది కూడా ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి గావించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సూర్యాపేటలో వ్యవసాయ మార్కెట్ గోడౌన్స్‌లో ఏర్పాటు చేసిన సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. పార్కింగ్, భద్రత అంశాలపై ప్రత్యేక ఏర్పాట్లు , కౌంటింగ్ నిమిత్తం ఏర్పాటు చేసిన గదులను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల లోపల, బయట సీసీ కెమెరాల ఏర్పాటు, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల వద్ద లైటింగ్, బారికేడ్లు, మీడియా సెంటర్లలో అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు.

# బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బిసి ముఖ్యమంత్రి

## - బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా



హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 25 ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని సిఎం చేస్తామని బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా అన్నారు.శనివారం హుజూర్‌నగర్‌లో జరిగిన బిజెపి సకలజనుల విజయసంకల్పసభలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహకారం,పథకాలతోనే తెలంగాణలో అభివృద్ధి జరిగిందని కేంద్రం ఇస్తున్న నిధులను బిఆర్ఎస్ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తూ పేదలకు కేంద్రం సంక్షేమ పథకాలు అందకుండా చేస్తుందని ఆయన విమర్శించారు.

కెసిఆర్ తెచ్చిన ధరణి పోర్టల్‌లో అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ లేదని అది కెసిఆర్ కుటుంబంతోపాటు బిఆర్ఎస్ మంత్రుల ఎటిఎం విత్‌డ్రా మిషన్‌గా మారిందన్నారు.సకల జనులు పోరాడి,కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కెసిఆర్ కుటుంబ పాలనకు ఆలనగా మారిందన్నారు.తెలంగాణ ఇచ్చామంటున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వడంలో ఆలస్యం చేయడంతో వేలాదిమంది యువకులు ఆత్మ బలిదానాలు చేసుకున్న విషయం ప్రజలు గమనించాలన్నారు.కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రభుత్వాలు తెలంగాణ ప్రాంతాన్ని భ్రష్టు పట్టించారన్నారు.రైతుల వ్యవసాయాభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి 6రెట్లు నిధులు పెంచడం రైతుల మీద బిజెపికి ఉన్న ప్రేమను అభిమానాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.రైతుల కోసం కేంద్రంపెట్టిన ఫసల్ బీమాయోజన రాష్ట్రం లో అమలు చేయకపోవడంతో రైతులకు నష్టం కలుగుతున్న విషయం తెలుసుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టిస్తుంటే ఇక్కడ మాత్రం డబుల్ బెడ్ రూంల ఇండ్ల నిర్మాణం కాగితాలకే పరిమితమైందన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం 6లక్షల మంది నిరుద్యోగుల కు ఉద్యోగాలిస్తే తెలంగాణలో ఉద్యోగావకాశాల నోటిఫికేషన్‌లు లేక వేసిన నోటిఫికేషన్ల ఉద్యోగాల భర్తీలో పేపర్ల లీకేజీ కుంభకోణం వల్ల నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందన్నారు.బిజెపి ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడితే ఖాళీగాఉన్న ఉద్యోగాలను 6నెలల్లో భర్తీ చేస్తామన్నారు.అలాగే డిగ్రీ పూర్తి చేసిన యువతకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందిస్తామన్నారు.

# ఓటు వేసిన ఎస్పీ రాహుల్‌హెగ్డే



**సూర్యాపేటక్రైం, నవంబర్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కును జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే శనివారం వినియోగించుకున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం నందు ఎస్పీ ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యం ఉందని, ప్రజాస్వామ్య బద్దంగ జరుగుతున్న ఎన్నికల్లో పౌరులు ప్రతి ఒక్కరు బాద్యతగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఎస్.వి ఇంజనీరింగ్ కాలేజీలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్స్ పరిశీలన



**సూర్యాపేట, ప్రభాతవార్త:** ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఇతర జిల్లాలకు చెందిన సిబ్బంది, పీఓ ఏపిఓ, ఓపిఓ, సూక్ష్మ పరిశీలకుల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంకతో కలిసి పరిశీలించారు. ఉద్యోగులు వినియోగించుకుంటున్న ఓటు హక్కు సరళిని వారు పరిశీలించి పలు సూచనలు చేశారు. పెసిలిటేషన్ సెంటర్‌లో ఏర్పాట్ల గురించి ఆర్డీవో వీర బ్రహ్మచారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట తాసిల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, చివ్వెంల తాసిల్దార్ రంగారావు, ఎలక్షన్ సూపరిడెంట్ శ్రీనివాసరావు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పోలీస్ అబ్జర్వర్



**భువనగిరి ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం పోలీస్ అబ్జర్వర్ విపుల్ కుమార్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వలిగొండ మండలం సంగెం 221, 223 నెంబరు పోలింగ్ కేంద్రాలను, గోకారం 227 పోలింగ్ కేంద్రాన్ని, వలిగొండలోని 250, 251, 252, 255, 256 నెంబరు పోలింగ్ కేంద్రాలను, పోచంపల్లి మండలంలోని కప్రాయిపల్లి 149 నెంబరు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. కప్రాయిపల్లి గ్రామస్థులతో ఆయన మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు వలిగొండ, పోచంపల్లి పోలీస్ స్టేషన్‌లను సందర్శించి ఎన్నికల దృష్ట్యా మండలంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# వీరయ్య గెలుపుకై మాలమహానాడు నాయకుల ప్రచారం

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:**

మాలమహానాడు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపు కోరుతూ శనివారం మాలమహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ మాలమహానాడు మహిళ కార్యకర్తలతో కలిసి ఏఎంసి కాలనీ, కొర్రాజుల గుట్ట, భగవాన్ దాస్ కాలనీల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిస్వార్ధ పరుడు, నిజాయితీగల వ్యక్తి పేద ప్రజలకు అండగా ఉండే నాయకుడు పొదెం వీరయ్యకే మాలమహానాడు మద్దతు ఉంటుందని, అందుకే ఆయన గెలుపు కోసం ప్రచారం చేస్తున్నామని, పొదెం వీరయ్యను గెలిపిస్తేనే భద్రాచలం ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, దళిత బహుజన యువత పెద్ద పెద్ద చదువులు చదువుకొని కూలి పనులు చేస్తున్నారని, తెలంగాణ యువతరానికి భవిష్యత్తు బాటలు వేసేందుకు ఆనాటి యువత తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యపాత్ర పోషించారని అన్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీ ఆశ చూపిన పదవులకు, డబ్బుకు ఆశపడకుండా నిబద్ధతగా ఉన్న పొదెం వీరయ్యని గెలిపిస్తేనే రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పుణ్యక్షేత్రమైన భద్రాచల ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే దళితులకు న్యాయం జరుగుతుందని, భద్రాచలం ప్రజలు పొదెం వీరయ్యను గెలిపించుకుంటేనే



భవిష్యత్తు ఉంటుందని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వీరయ్య తప్పనిసరిగా మంత్రి అవుతారని, ఈ నియోజకవర్గ నుంచి ఆయన మంత్రిగా ఉంటే మన నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తారని ఆయన ప్రజలకు వివరిస్తూ పొదెం వీరయ్యకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో మాల మహానాడు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ 21వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు

**-ఘనంగా అయ్యప్పల మహాపడి పూజ**

**-పూనకాలతో ఊగిపోయిన భక్తులు**

**సారపాక ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండలం సారపాక గాంధీనగర్ శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి 21వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలలో భాగంగా శనివారం అయ్యప్ప స్వాముల మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ, వినాయకుడు విద్యుత్ అలంకరణలు నయనానందకరంగా నిలిచాయి. మహాపడి పూజ సమయంలో భక్తులు, భజన బృందాలు ఆలపించిన గీతాలతో భక్తులు తన్మయత్వం చెంది పూనకాలతో ఊగిపోయారు. మహాపడి పూజలో 18 మెట్ల కలశపూజ ప్రత్యేక పుష్పాలంకరణ, విద్యుత్



కాంతులు భూలోక వైకుంఠాన్ని తలపించిందని భక్తులు తమ జన్మ ధన్యమైందని తలుస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వరార్చన పెడన శ్రీ బాలాజీ గురుస్వామిచే భజనాకార్యక్రమం, శివన్ గురు అయ్యప్ప భజన్ రాంబాబు స్వామి భజన బృందంచే అయ్యప్ప నామ సంకీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వెల్ది శివసాయి కుమార్ శర్మ, అయ్యప్పలు భూక్యా రమేశ్, సిలివేరు శ్రీనివాస్, సలివేరు ఆంజనేయులు, కుమార్, మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు స్కూల్ అసిస్టెంట్ సస్పెండ్

**-ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి**



భువనగిరి ప్రభాతవార్త: ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు బీబీనగర్ మండలం వెంకిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ జి.గాయత్రిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యా శాఖ అధికారి నారాయణ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చచేశారు. రాయగిరిలోని విద్యా జ్యోతి హై స్కూల్‌లో జరుగుతున్న రెండవ విడుత ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ శిక్షణా కార్యక్రమానికి ఉదయం 9 గంటలకు హాజరు కావలసిఉండగా ఆమె 2 గంటలు ఆలస్యంగా శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారని, జిల్లా విద్యాశాఖ అధికారి ఆలస్యానికి కారణములు అడిగితే అల్ప కారణాలు తెలుపుతూ నిర్లక్ష్యంగా సమాధానాలు ఇవ్వడం జరిగింది. ఆమె ఎన్నికల విధుల పట్ల బాధ్యతగా లేదని అట్టి ఉత్తర్వులలో పేర్కొంటూ సివిల్ సీర్వసెస్ రూల్స్ 1991 ప్రకారం నిబంధన 8లోని సబ్ రూల్ 1 ప్రకారం ఆమెను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. సస్పెన్షన్ కాలంలో ముందు అనుమతి లేకుండా ఆమె హెడ్క్వార్టర్స్ దాటి వెళ్లరాదని, అట్టి ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# కార్మికుల శ్రేయస్సు ముఖ్యం : ఎండి చాంద్‌ఖాన్

బీబీనగర్, నవంబర్ 25 ప్రభాతవార్త




కార్మికుల శ్రేయస్సు ముఖ్యమని హిందుస్థాన్ సానిటరీ వేర్ కార్మిక సంఘం అధ్యక్షులు ఎండి.చాంద్‌ఖాన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు తనపై తప్పుడు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని, నేనెప్పుడైనా కార్మికుల పక్షాన నిలబడ్డానన్నారు. కార్మికుల సంక్షేమమే తన లక్ష్యమన్నారు. తాను పార్టీ మారినా నిరంతరం కార్మికుల కోసం పని చేసానన్నారు. కార్మక సంఘంనకు తాను పార్టలో కొనసాగడానికి సంబంధం లేదన్నారు. తాను పార్టీ మారే విషయాన్ని కార్మిక సంఘం అధినాయకత్వానికి తెలియజేసిన తర్వాతనే తాను పార్టీ మారినట్లు తెలిపారు. తనపై కార్మిక సంఘం అధినాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కార్మికులను అయోమయంలో పెట్టేందుకు కొంత మంది కాంగ్రెస్ నాయకులు పనికట్టుకుని ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. అలాంటి నాయకులపై చట్టపరమైన చర్యలకు ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు.

# బిఆర్ఎస్‌లోకి యువజనుల ఆహ్వానం

బీబీనగర్, నవంబర్ 25 ప్రభాతవార్త



బీబీనగర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో శనివారం గుర్రాలదండి గ్రామ పంచాయతీలోని మక్త నాయక్ తండాకు చెందిన పలువురు యువజనులు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్శితులై రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డిల ఆద్వర్యంలో శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజవకర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నిరంతరం పాటుపడ్డారని, మరింత అభివృద్ధి చెందేందుకు శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారితో ధరావత్ శ్రీకాంత్, చంద్రకాంత్, నరేష్, రాజు, అనిల్, సందీప్, ధరావత్ చరణ్, నగేష్, పవన్, వంశీ, లోకేష్, దుర్గా ప్రసాద్, మహేష్, పరమేష్, సురేష్, సాయి, సాగర్, నవీన్, ప్రవీణ్‌లు ఉండగా కార్యక్రమంలో ఉప సర్పంచు వంగూరు శ్రీనివాస్, వార్డు సభ్యులు కాటేపల్లి నాగేష్ తదితరులున్నారు.

# అద్దంకికి ఆత్మీయ సత్కారం

నార్కట్‌పల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీశ్రీ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ గౌరవ సలహాదారు , ఆలయ మహా మండప దాత మరియు సింహద్వార దాత అయినటువంటి ప్రముఖ సాహితీవేత్త అద్దంకి కృష్ణమాచారి ఇటీవలి మనం ఫౌండేషన్ నుండి గౌరవ డాక్టరేట్ పొందిన నేపథ్యంలో ఆయనకు ఆదివారం ఆలయ ఆవరణలో ఆత్మీయ సన్మానం నిర్వహిస్తున్నామని, కమిటి సభ్యులు, గ్రామస్థులు, ఆత్మీయులు, సాహితీవేత్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమానికి ఆలయ కమిటి సభాధ్యక్షులు పెండోట సోమయ్య, ముఖ్య అతిధులు డా॥కూరెళ్ళ విఠలాచారి, ప్రముఖ సాహితీ వేత్త, ఆత్మీయ అతిధులు భేతోజు సత్యనారాయణ సిద్ధాంతి ప్రముఖ పంచాంగ కర్త ,దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రధానార్చకులు మల్లాచార్యులు, చిట్యాల మండలం మూసిగూడెం శ్రీశ్రీ శివాలయం ప్రధాననార్చకులు నాగార్జున సత్యనారాయణ శర్మ, సీనియర్ జర్నలిస్టు అబ్బోజు మదనాచారిలు పాల్గొననున్నారని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# దేవాలయంలో ఘనంగా జెండా పూజ

నార్కట్‌పల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త

హిందువు సంస్కృతికి ప్రతీక అయినటువంటి ఓంకారాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలన్న సంకల్పంతో పవిత్ర కార్తీక మాసం సందర్భంగా కార్తీకమాసోత్స వాలలో భాగంగా మండల కేంద్రంలో బస్టాండ్ వెనుకగల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం ఘనంగా జెండా పూజను నిర్వహించారు.శ్రీ రామ జయరాయ జయజయరామ అనే శ్లోకాన్ని పఠిస్తూ జెండాలతో దేవాలయంలో ప్రదిక్షణలు చేసి అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అర్చకత్వంలో పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం జెండాలను భక్తులకు పంపిణీ చేశారు.



# పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం పాటుపడాలి

బీబీనగర్, నవంబర్ 25 ప్రభాతవార్త

భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం పాటుపడాలని జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. శనివారం వడ్డెర సంఘం నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆంజనేయులును కలిసి వడ్డేరుల సంఘం పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం పాటుపడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు గొలుసుల కనకయ్య, వలిగొండ మండల అధ్యక్షులు పీట్ల మల్లేశం, నాయకులు పాలకొల్లు ఆంజనేయలు, రాచమల్ల శ్రీనివాసులు, ఆకుల ప్రభాకర్, గుర్రాల దండి సర్పంచు లాలూ నాయక్, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

# ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సహకరించాలి

నార్కట్‌పల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త



ఈ నెల 30న జరుగనున్న తెలంగాణ అసెంబ్ల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అతి సమస్యాత్మక గ్రామంగా గుర్తించబడినటువంటి బ్రాహ్మణ వెల్లెంల మరియు కొత్తగూడెం గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని ప్రజలు కూడా తమకు సహకరించాలని నల్లగొండ డిఎస్‌పి శ్రీధర్ రెడ్డి, నార్కట్‌పల్లి సిఐ సురేందర్ మరియు స్థానిక ఎస్సై సైదాబాబులు గ్రామ ప్రజలను కోరారు.శనివారం గ్రామంలో 65 మంది కేంద్ర బలగాలతో కలిసి ఆయా గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన అనంతరం వెల్లెంల గ్రామంలో గ్రామపంచాయితీ దగ్గర అన్ని పార్టీల కార్యకర్తలు, ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.రాబోయే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా మెసేజ్‌లు పెట్టవద్దని సూచించారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 25 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం మొగుదాల హర్షిని జన్మదినం సందర్భంగా మొగుదాల రమేష్‌గౌడ్ అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, ఆలయ మాజీ అధ్యక్షులు బొబి ఋళ్ల మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అలుగుబెల్లి అనిల్‌కుమార్, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్‌గౌడ్, తిరందాసు జగన్నాథం, బొడ్డుపల్లి యాదగిరి తదితరులున్నారు.

# ఖుదాభక్షుపల్లిలో కాంగ్రెస్ వర్గపోరు మధ్య సీపీఐ ముమ్మర ప్రచారం హవా...!!



మర్రిగూడ, నవంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని ఖుదాభక్షుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సీపీఐ కార్యకర్తలు, నాయకులు శనివారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, గ్రామ మాజీ ఎంపిటిసి చిరగోని బలరాం, గ్రామశాఖ సహాయ కార్యదర్శి ఇస్కిళ్ల మహేందర్‌ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు నెలకొన్నట్లు గ్రామస్తులు బాహాటంగానే పేర్కొంటున్నారు. గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేపట్టకపోయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్, సిపిఐల మద్దతు నెలకొన్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సీపీఐ నాయకులు, కార్యకర్తలు మాత్రం గ్రామంలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేపట్టడం కొసమెరుపు.

# ఎరుగండ్లపల్లి లో బిజెపి ఇంటింటి ప్రచారం



మర్రిగూడ, నవంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని ఎరుగండ్లపల్లి మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ పరిధిలోని అజిలాపురం, నర్సింహాపురం గ్రామాల్లో శనివారం బిజెపి నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అజిలాపురం మాజీ సర్పంచ్ లాలునాయక్, ఎరుగండ్లపల్లి శక్తి కేంద్రం ఇంచార్జి పంగ యాదయ్య, మహేష్, శోభన్‌బాబు, మహిళలు పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ బిజెపి ఎమె ్మల్యే అభ్యర్థి చలమల కృష్ణారెడ్డిని గెలిపించాలని వేడుకున్నారు.

# ఆయిల్‌ఫెడ్‌కి హైకోర్టు ఝలక్

**స్టేటస్‌కో వచ్చేనెల 6 దాకా పొడిగిస్తూ ఆదేశాలు**

**రైతుల సొమ్ములతో ఆటలేంటంటూ పెదవి విరుపులు**

**న్యాయపోరాటంలో నెగ్గేదెవరో**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**



పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ టెండర్‌కి సంబంధించి తెలంగాణా హైకోర్టు ఆయిల్‌ఫెడ్‌కి షాకిచ్చింది. తొలుత కేవలం 3 రోజులు మాత్రమే స్టేటస్‌కో మంజూరు చేసిన న్యాయస్థానం ఆ వెసులుబాటుని 06.12.2023 తేదీ దాకా పొడిగించడంతో ఒకరకంగా సమాఖ్య ఇరకాటంలో పడినట్లేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సంబంధించి మొన్న ప్రభాతవార్త మొదటి వార్తను ఇవ్వడం జరిగింది. సిద్దిపేట ప్రాసెసింగ్ యూనిట్ బిడ్డింగ్‌లో ఎల్-1 గా ఉన్నటువంటి "జాఫ్రో" కి టెక్నికల్ ఎవాల్యూషన్ లో పాయింట్లు తగ్గడం, అదే సమయంలో ఎల్-2 గా ఉన్న "ప్రియూనిక్" కంపెనీ వారికి ఈ విషయంలో కాస్త సర్దుబాటు దక్కడం వంటి అంశాలు క్రమేపీ రైతాంగంలో ఆసక్తికర చర్చకు దారితీస్తున్నాయి. అసలు ఏం జరుగుతున్నదంటూ చాలామంది దీనిమీద దృష్టిపెడుతున్నారు. టెండర్ ఎవరికి ఖరారు చేయాలనే అంశం పూర్తిగా టిఎస్ ఆయిల్‌ఫెడ్ యాజమాన్యానిదనే విషయంలో మరో వాదనకు తావుండకపోవచ్చు. అదే సమయంలో ఈ మార్కుల నిర్ధారణ కోణం మాత్రం న్యాయస్థానముందు వాదనకు నిలబడుతున్నది. అందుకు ఫెడరేషన్‌కి విచక్షణాధికారాలుంటాయా ? లేక టెండర్ నిబంధనలకు కట్టుబడి ఎల్-1 కి పెద్దపీట వేయాలా ? అన్న సంకటానికి కోర్టులు మాత్రమే పరిష్కారం చూపాల్సి ఉన్నది. ఈ నేపథ్యం అనేక ప్రతికూల ఆలోచనలకు దారి చూపుతున్నది.

**టెండర్ ప్రక్రియలో తీవ్ర జాప్యం తప్పదా ?**

తగువు హైకోర్టుకి చేరాక అదిప్పట్లో తెగుతుందా అంటే ఏమో అనుమానమే. ఎల్-1 గా నిలిచినందున న్యాయంగా టెండర్ తమకే ఇవ్వాలని జాఫ్రో కంపెనీ వారు రిట్‌పిటిషన్ నెంబర్: 32295 ద్వారా వ్యాజ్యం దాఖలు చేసిన విషయాన్ని ఇప్పటికే చెప్పడం జరిగింది. 22.11.2023 తేదీన గౌరవ న్యాయమూర్తి దీంట్లో 24.11.2023 దాకా స్టేటస్‌కో మంజూరు ఇచ్చారు. మళ్ళీ 23.11.2023 నాడు ఈ ఆదేశాన్ని 06.12.2023 వరకూ పొడిగిస్తూ 01.12.2023 లిస్ట్ చేయడం గమనార్హం. ఈ రిట్‌లో వ్యవసాయ-సహకార సంస్థ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ., తెలంగాణా రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ ఛైర్మెన్‌అండ్‌మేనేజింగ్ డైరెక్టర్.,ప్రియూనిక్.,ఈ మూడు విభాగాలనూ పార్టీలుగా చేశారు. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే.,ఓ పక్కన స్టేటస్‌కో కొనసాగుతుండగా.,వీరంతా కౌంటర్లు వేయాల్సి ఉంటుంది. అది సాధారణ ప్రక్రియ అనేది తెలియంది కాదు. కాబట్టి ఇది ఇప్పట్లో తెలేదికాదనే భావనలున్నాయి. ఈమధ్యలో ఎన్నికలు-ప్రభుత్వ మార్పులు ఉన్నాయి. మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తే ఎలాంటి ఇబ్బందులుండకపోవచ్చు. అప్పుడు పూర్తిగా ఇరు పక్షాలూ కోర్టు ఇచ్చే తీర్పులమీద మాత్రమే ఆధారపడాల్సి వస్తుంది. ఇందులో కూడా అప్పీళ్ళు-కాలయాపనలు తప్పేవి కాదు. కానీ బిఆర్ఎస్ కాకుండా మరో ప్రభుత్వం గద్దెనెక్కితే ఈ టెండర్ నేపథ్యం మరింత రసవత్తరంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. అతి తక్కువకి కోడ్ చేసిన తమకు అన్యాయం జరుగుతున్నదంటూ.,జాఫ్రో అధిష్ఠానం చాలా పెద్దస్థాయి నేతలవద్ద తమ అవస్థలు చెప్పుకున్నట్లు తెలిసింది. అప్పారావుపేట నేపథ్యాన్ని కూడా ఏకరువు పెట్టారట. 2016లో తామిక్కడ ఎల్-2 గా ఉన్నామనే ఒకేఒక కారణంతో తక్షణం ఎల్-1 కి టెండర్ కట్టబెట్టారని, మరి ఈసందర్భంగా టెక్నికల్ ఎవాల్యూషన్లేమీ ప్రస్తావనకు రాలేదని కూడా గుర్తుచేసినట్లు తెలిసింది. మరో వైపున రైతులూ దీనిపై సంఘటితమవుతున్నారు. రూ.14కోట్లకు అధికంగా కోడ్‌చేసిన వారు.,టెండర్ ప్రక్రియ పూర్తయ్యాక (కమర్షియల్ ఓపెనింగ్ తరువాత) తిరిగి తానుకూడా రూ.100కోట్లకు దిగిరావడం ఒక రకంగా మంచిదే అయినా.,ఇలా పరస్పర విరుద్ధ ప్రవర్తనలు అనేక అనుమానాలు కలిగిస్తాయని వారు భావిస్తున్నారు. ఏది ఏమైనా రాబోయే రోజుల్లో మరింత ముదిరి పాకానపడుతుంది.



## రాజ్యాంగంపై అవగాహన ఎంతో అవసరం

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

**కొత్తగూడెం లీగల్, నవంబర్ 25 - ప్రభాతవార్త:**

రాజ్యాంగంపై ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్‌లోజరిగిన రాజ్యాంగ దినోత్సవంలో జిల్లా జడ్జి పాటిల్ వసంత్ అన్నారు. భారత రాజ్యాంగం పట్ల ప్రతీ పౌరుడు బాధ్యత, గౌరవంగా ఐక్యత సమానత్వం ఉండాలని రాజ్యాంగాన్ని డాక్టర్ అంబేద్కర్ రూపొందించారని చెప్పారు. రాజ్యాంగం పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సోదర భావాన్ని తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం.శ్యాంశ్రీ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామారావు, మొదటి అదనపు జూనియర్ జడ్జి సుచరిత, కొత్తగూడెం బార్ ఉపాధ్యక్షుడు రమేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తం రావు, న్యాయవాదులు లక్కినేని సత్యనారాయణ, అనుబ్రోలు రాంప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**-దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారా మచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయ నోత్సవాలలో భాగంగా డిశంబర్ 23వ తేదీన నిర్వహించనున్న ఉత్తం ద్వార దర్శనంకు సంబంధించిన సెక్టార్ టిక్కెట్‌లను ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరిగిందని, ఈ ఆన్‌లైన్ సేవలను వినియోగించుకుని భక్తులు టిక్కెట్‌లను బుక్ చేసుకోవాల్సిందిగా దేవస్థాన కార్యనిర్వ హణాధికారి ఎల్.రమాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..శ్రీస్వామి ఉత్తరద్వార దర్శనం మహో త్సవాన్ని వీక్షించగోరు భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఉత్తర ద్వారం ఎదు ట గల స్థలాన్ని సెక్టర్‌లుగా విభజించి ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరిగి ందని అన్నారు. భక్తులు హెచ్‌టీటీపీఎస్:// భద్రాద్రిటెంపుల్. తెలంగాణ. జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా టిక్కెట్‌లను బుక్ చేసుకోవాల్సిందిగా సూచించారు. వీఐపీ సెక్టార్ టిక్కెట్‌ను రూ.2వేలకు కేటాయించి 700 మందికి గాను టిక్కెట్లు పొందుపరచగా అందులో శనివారానికి 167 టిక్కెట్లు బుక్ అయ్యాయని, ఇంకా 533 టిక్కెట్లు అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు. అదేవిధంగా సెక్టార్ ఏ టిక్కెట్ రూ.1000కు కేటాయించి 300ల మందికిగాను టిక్కెట్లు పొందుపరచగా అందులో 93 మందికి గాను టిక్కెట్లు బుక్ అయ్యాయని, ఇంకా 207 మందికి గాను టిక్కెట్లు ఉన్నాయని, సెక్టార్ బీ టిక్కెట్ ధర రూ.500లు కేటాయించి 650 టిక్కెట్లు పొందుపరచగా 72 టిక్కెట్లు బుక్ అయ్యాయని, ఇంకా 578 టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సెక్టార్ సీ టిక్కెట్ ధర రూ.500లకు కేటాయించి 100 మందికి గాను టిక్కెట్లు పొందుపరచగా అందులో ఎటువంటి బుకింగ్ కాలేదని, సెక్టార్ డీలో టిక్కెట్ ధర రూ.500లకు కేటాయించి 100మందికి గాను టిక్కెట్లు పొందుపరచగా 10 టిక్కెట్లు బుక్ అయ్యాయని, ఇంకా 90 టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయని, సెక్టార్ ఈ టిక్కెట్ ధర రూ.250కు కేటాయించి 500ల మందికి టిక్కెట్‌లు పొందపరుచగా 92 మంది టిక్కెట్‌లు బుక్ చేసుకున్నారని, ఇంకా 408 టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ సేవలు డిశంబర్ 23వ తేదీ సాయంత్రం 5 గంటలకు వరకు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఉత్తర ద్వార దర్శనానికి ఇంకా 26ల గడువు ఉన్నందున భక్తులు ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. బుక్ చేసుకున్న భక్తులు డిశంబర్ 13వ తేదీ నుండి డిశంబర్ 23వ తేదీ ఉదయం 5 గంటల వరకు తానీషా కళ్యాణ మండపం (సీఆర్‌వో) నందు ఒరిజినల్ టిక్కెట్లు పొందవచ్చునని సూచించారు.



## కరుణాకర్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలో వైఎస్సార్ నగర కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త వైఎస్ఆర్ కాలనీ విసనేపల్లి కరుణాకర్ ప్రమాదవశాత్తు కింద పడి గాయపడి మమత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కరుణాకర్‌ను ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కకుమార్ కలిసి పరామర్శించారు. వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖర్చుతో నిమిత్తం లేకుండా ఉచితంగా అన్ని వైద్య చికిత్సలు నిర్వహించాలని ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. పూర్తిగా కొలుకునే వరకు మంచి వైద్యం అందించాలని, త్వరగా కోలుకుని సాధారణ స్థితికి రావాలని ఆకాంక్షించారు. వారి వెంట కాటా సత్యనారాయణ బాబ్జీ, బీఆర్ఎస్ నాయకులు గొల్లపూడి రాం ప్రసాద్, మోహన్, వీరేందర్ పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్ కమీషనింగ్ ప్రక్రియ పూర్తి



**-పినపాకలో 1,98,402 మంది ఓటర్లు**

**-244 పోలింగ్ కేంద్రాలు**

**-పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 25**

ఈ నెల 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవీఎంలు, వీవీ ప్యాట్ కమీషనింగ్ ప్రక్రియ పూర్తి చేసినట్లు పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. ఆయన శనివారం మణుగూరు కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం వద్ద నిర్వహించిన ఈవీఎం, వీవీ ప్యాట్ కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో 1,98,402 మంది ఓటర్లు ఉన్నారని, ఇందుకోసం 244 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది పీవో, ఏపీవో, ఓపీవోలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇటీవల 80 సంవత్సరాలు పైబడిన వయో వృద్దులకు, దివ్యాంగుల(పీడబ్ల్యూడీ)కు ఇంటి వద్దనే హోం ఓటింగ్ నిర్వహించినట్లు 108 మంది ధరఖాస్తులు చేసుకున్నారని వారికి ఇంటి వద్దకు వెళ్లి హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించినట్లు 108 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.